జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 20, జూన్ 2024

## గత వైభవ దీప్తి...
# అమరావతి





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, జూన్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## సమగ్రంగా... సవివరంగా... సముచితంగా..

- రోజుకి 10 గంటలు చొప్పున సమీక్షలు,
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖలవారీ సమీక్ష సమావేశాలు
- శాఖాపరమైన విషయాలు అవగాహన పరచుకుంటూ.. ప్రాధాన్యాంశాలు నోట్ చేసుకుంటూ సాగిన సమావేశాలు
- ఉన్నతాధికారులకు సముచిత గౌరవం ఇస్తూ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల పరిశీలన
- శాఖలపై తన ఆలోచనలను ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్

06



## దళితులకు చంద్రబాబు పెద్ద పీట

- హెూమంత్రి పదవిని దళిత ఎస్సీ మహిళకు ఇవ్వడం గర్వకారణం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య ఆశీర్వాదం తీసుకున్న హెూంమంత్రి
- శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తిగా కట్టుబడి పనిచేస్తా: వంగలపూడి అనిత

08







- మాజీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి ప్రింటింగ్ కమిషనర్
- సునీల్, రిషాంత్‌రెడ్డికి నో పోస్టింగ్
- జగన్ బ్యాచ్‌కు బాబు ఝలక్
- గతంలో సునీల్, రిషాంత్‌రెడ్డి ఓవరాక్షన్
- టీడీపీ కార్యకర్తలకు సునీల్ వేధింపులు
- ఎంపి రాజుపై థర్డ్ డిగ్రీలో హస్తం
- తాజాగా ఆయనపై ఫిర్యాదు చేసిన రఘురామరాజు
- వైసీపీ కార్యకర్తలా పనిచేసిన రిషాంత్‌రెడ్డి
- ఏకంగా చంద్రబాబుపైనే హత్యాయత్నం కేసు
- బాబు ఫోన్ చేసినా తీయని రాజేంద్రనాథ్‌రెడ్డి
- టీడీపీ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని నిర్లక్ష్యం
- వైసీపీ నేతలొస్తే లేచి నిలబడి విధేయత ప్రదర్శించిన వైనం
- బాబు నిర్ణయాలపై టీడీపీ శ్రేణుల ఖుషీ
- రాజేంద్రనాథ్‌రెడ్డికి పోస్టింగ్‌పై అసంతృప్తి

# ఆ ముగ్గురికీ బాబు ఝలక్

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్‌రెడ్డి హయాంలో వైసీపీ కార్యకర్తలు కూడా ఈర్ష్యపడే స్థాయిలో ఆ పార్టీతో అంటకాగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి.. చంద్రబాబు సర్కారు వరస వెంట వరస షాకులిస్తోంది. తాజాగా జగన్ ఫ్యాన్స్‌గా ముద్ర పడ్డ ముగ్గురు ఐపిఎస్‌లకు ఝలక్ ఇచ్చింది. మరికొద్దిరోజుల్లో 'జగన్ ఫ్యాన్స్ రెడ్డి బ్యాచ్ ఐపిఎస్'లకు ఝలక్ ఇచ్చేందుకు జాబితా సిద్ధమవుతోంది. బహుశా వీరికి కొన్నేళ్ల పాటు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోయినా ఆశ్చర్యం లేదు.

మాజీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని ప్రింటింగ్ స్టేషనరీ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఫైర్ సర్వీసు డీజీగా ఉన్న సునీల్‌ను, జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆయన స్థానంలో శంకబ్రత బగ్చీ నియమితులయ్యారు. ఎస్పీ రిషాంత్‌రెడ్డిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ నుంచి రిలీవ్ చేస్తూ, డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తన పార్టీ కార్యకర్తలను మెప్పించే బదిలీ ప్రక్రియకు తెరలేపారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల హయాంలో ఆయన దన్ను చూసుకుని రెచ్చిపోయిన ఐపిఎస్, ఐఏఎస్‌లను శంకరిగిరి మాన్యాలు పట్టిస్తున్న చంద్రబాబు వైఖరిపై పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఈవిధంగా వ్యవహరిస్తారని తాము ఊహించలేదని, ఆయన ఏమాత్రం మారరు. తామే మారాలన్న అభిప్రాయంతో ఉన్న పార్టీ శ్రేణులు-నేతలు తాజా బదిలీలలపై సంభ్రమాశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా మాజీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రె డ్డిని ప్రింటింగ్ కమిషనర్‌గా నియమించారు. నిజానికి ఇది పనిష్మెంట్ పోస్టు. పెత్తనం చేయడానికి అక్కడ ఏమీ ఉండవు. ఆయనకు అప్రాధాన్యమైన ఈ పోస్టు కూడా, ఈ పరిస్థితిలో ఎక్కువేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పోలీసు శాఖలో రెడ్లకు పట్టం కట్టి, ఫోన్-వీడియో కాన్ఫరెన్సులో తనకు గిట్టని అధికారుల సంగతి చూస్తానంటూ బెదిరించే కసిరెడ్డి, అప్పట్లోనే విమర్శలు ఎదుర్కొన్నారు.

ఇటీవల పల్నాడు జిల్లా ఎస్పీగా పనిచేసిన బిందు మాధవ్‌ను.. కాన్ఫరెన్సులోనే అందరి సమక్షంలో 'నీ సంగతి తేలుస్తా'నని, బహిరంగంగా హెచ్చరించారన్న ఆరోపణలు ఆ శాఖలో వినిపించాయి. ఇక ఎన్నికల సమయంలో రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటలిజన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు ఐజీలు.. ఎస్పీ నుంచి డీఎస్పీల వరకూ ఫోన్లు చేసి.. మళ్లీ వైసీపీనే అధికారంలోకి మిగతా.. 2లో



## నా గెలుపు కార్యకర్తలు పెట్టిన భిక్ష

- హెల్త్ డిపార్ట్మెంట్‌లో జగన్ చేసిన లీలలు అన్నీ ఇన్నీ కావు
- ఆరోగ్య శాఖలో రూపాయి బిళ్ళ లేదు
- పరిమితులకు లోబడి పార్టీని విస్తరిస్తాం
- ప్రతి కార్యకర్తకు బీజేపీ అండగా ఉంటుంది
- ఏపీ వైద్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్

04



## రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం

- ప్రజలను రెవిన్యూ శాఖకు చేరువ చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ శాఖను దేశానికే ఆదర్శంగా నిలిచేలా ప్రయత్నం చేస్తాను
- భూముల రీసర్వేలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం
- రెవెన్యూ శాఖలో జవాబుదారీ తననాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం
- రెవెన్యూ సిబ్బందికి శిక్షణకై ప్రత్యేకంగా రెవెన్యూ అకాడమీ ఏర్పాటుకు ప్రయత్నం
- భూరికార్డుల పటిష్ట నిర్వహణకు బ్లాక్ చైన్ విధానం తెస్తాం
- కోర్టు కేసుల సమర్ధ నిర్వహణకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు విధానం ప్రవేశ పెడతాం
- జూన్ 20 రెవెన్యూ దినోత్సవ కేక్ కట్ చేసి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు
- రాష్ట్ర రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,20 జూన్,మహానాడు:

రాష్ట్ర రెవెన్యూ శాఖ సేవలు విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి రెవెన్యూ శాఖను మరింత చేరువ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవలను మరింత పారదర్శకంగా అమలు చేసి మిగతా.. 2లో



## అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు

- ప్రజా రాజధానిని అపహాస్యం చేసి విధ్వంసం చేశారు
- ఒక వ్యక్తి మూర?త్వంతో రాష్ట్రానికి తీరని నష్టం
- నాడు పుణ్యనదుల నుంచి తెచ్చిన నీరు, మట్టి వల్లనే నేడు మళ్లీ అమరావతి నిలబడింది
- 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు అమరావతి
- 80 శాతం పూర్తి అయిన నిర్మాణాలను అలాగే వదిలేశారు
- రాజధాని పనులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం... అందరి సహకారంతో, ప్రణాళికతో ముందుకు పోతాం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- నాలుగు గంటల పాటు అమరావతిలో సీఎం పర్యటన.... రాజధాని భవనాల పరిశీలన

అమరావతి,మహానాడు:

రాష్ట్రానికి అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలని...గత పాలకుల మూర?త్వం వల్ల రెండూ విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని అపహాస్యం చేసి విధ్వంసం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో తన రెండో పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు గురువారం అమరావతి రాజధానిలో పర్యటించారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన, విధ్వంసాలకు గురైన నిర్మాణాలు, శిథిలాలను పరిశీలించారు. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఉండవల్లిలోని ప్రజావేదిక శిథిలాలను మొదట మిగతా.. 2లో



## ఆ గోవులను కోర్టులో ప్రవేశపెట్టండి

- ఏపీ హైకోర్టు చరిత్రలో జంతువుల కోసం తొలిసారి హెబియస్ కార్పస్ పిటిషన్
- బంగారం దొరికితే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పాటించకుండా ఎవరికైనా ఇచ్చేస్తారా?
- గో సంతతి అక్రమ తరలింపుపై విజయవాడ పోలీసులపై మండిపడ్డ హైకోర్టు

03



## అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి

02

## కొత్త గనులు రావడం తప్పనిసరి

- సింగరేణికి కేటాయించమని అడుగుతున్నాం
- అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధం
- మాకు భేషజాలు లేవు
- నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేసింది
- అవంతిక, ప్రతిమ రెండు కంపెనీల కాంట్రాక్టు రద్దు చేస్తాం
- బిఆర్ఎస్ కూడా కలిసి రండి... గతంలో లాగా కుట్రలు చేయవద్దు
- కేసీఆర్, కేటిఆర్ మాట్లాడతానంటే ఆధారాలు తో సహా నేను చర్చకు సిద్ధం
- ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం,మహానాడు:

సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న అన్ని బొగ్గుబ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించమని కోరుతున్నాం. రేపు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ఇదే విషయం విన్నవించబోతున్నాం. తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసాగాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరి.

ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి కేటాయించమని అడుగుతున్నాం. కిషన్ రెడ్డి తెలంగాణకి చెందినవారు కనుక ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ప్రధానమంత్రితో అఖిలపక్షం ద్వారా కలవడానికి సహకరించాలని కోరుతున్నాం. అఖిలపక్షం ద్వారా



ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం. మా ప్రాంతంగనులు మాకు ఇవ్వండి మిగతా.. 8లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 21, జూన్ 2024

# అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు. అక్కడి నుండి బయలుదేరి ఉద్దండరాయుని పాలెంలో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా నాడు రాజధానికి భూమిపూజ జరిగిన వేదిక వద్ద మోకాళ్లపై ప్రణమిల్లారు.

అక్కడ నుంచి బయలుదేరి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహాలను పరిశీలించారు. తరువాత ఆలిండియా సర్వీసెస్ న్యాయమూర్తుల కోసం నిర్మించిన భవన సముదాయాలు పరిశీలించారు. అనంతరం మంత్రుల నివాస గృహాలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన అపార్ట్మెంట్లను పరిశీలించారు. ప్రతి నిర్మాణం లోపలికి వెళ్లి ఆయా ఫ్లాట్స్ విస్తీర్ణం, ప్లాన్ లో ఉన్న సౌకర్యాలు, డిజైన్ల గురించి అధికారులతో మాట్లాడారు. అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్డులో ఉన్న సిఆర్ డిఏ భవనం వద్ద మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## ఏ అంటే అమరావతి....పీ అంటే పోలవరం

'రాజధాని కోసం భూములిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. "అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారడంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో రైతులు ఆందోళనలు విరమించారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం...భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

ఏపీ అనే పదంలో ఏ అంటే అమరావతి...పీ అంటే పోలవరం. అమరావతి ప్రజారాజధాని...తెలుగువారికి చిరునామాగా ఉంటుంది. 5 కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంది. ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశారు. దక్షిణ భారతదేశంలో ఎక్కువనీళ్లు ఉండే నది గోదావరి. పోలవరం నిర్మాణం జరిగి నదుల అనుసంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లివ్వచ్చు.

విభజన అనంతరం రాజధాని కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, అమరావతి రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది"అని సీఎం చంద్రబాబు అన్నారు.

## పోలవరం-అమరావతి వ్యక్తిగత అంశాలు కావు..

'ప్రజలు కూటమికి ప్రజలు ఏకపక్షంగా ఓట్లు వేశారు...రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద విజయం ఎప్పుడూ రాలేదు. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి పనికిరాడని ప్రజలు తీర్పు ఇచ్చి 11 సీట్లకు పరిమితం చేశారు. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి, అర్హతలేని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం ఎంత నష్టపోతుందో గత ఐదేళ్లలో చూశాం. పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినది కాదు...వ్యక్తికి, వర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయి. ప్రజల్ని సాధికారితవైపు నిలబెట్టవచ్చు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తైతే రాయలసీమ రతనాల సీమ అవుతంది. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపింది. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి వల్ల, మూర?త్వం వల్ల ఖర్చు కూడా రెట్టింపు అయ్యింది." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆ మహిమే రాజధానిని కాపాడింది

"ఎవరైనా సీఎం అయితే మంచి కార్యక్రమంతో ప్రజలను మెప్పిస్తారు. కానీ ప్రజావేదిక కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. 16 వేల గ్రామాలు, దేశవ్యాప్తంగా పవిత్రమైన ప్రాంతాల నుండి మట్టి, నీళ్లు తెచ్చి అందరు దేవుళ్ల ఆశీర్వాదాలతో శంకుస్థాపన చేశాం. ప్రధాని నరేంద్రమోదీ కూడా పార్లమెంట్ మట్టి, యమునా నది నుండి నీళ్లు తెచ్చి నాడు మనకు సంఘీభావం తెలిపారు. ఆ మహిమే నేడు రాజధానిని కాపాడింది. తాత్కాలికంగా కొంతమంది అతాలకుతలం చేయాలనుకున్నా ఈ మహత్యం వల్ల మళ్లీ నిలబెట్టుకోగలిగాం" అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## త్వరలో శ్వేతపత్రం విడుదల

"రాజధానిలో ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి...పైగా ఇష్టాను సారంగా విధ్వంసం చేశారు. పైపులు, ఇసుక దొంగతనం చేయడంతో పాటు రోడ్లను కూడా తవ్వకుపోయారు. ఒక్క బిల్డింగును కూడా పూర్తి చేయలేదు. రోడ్ల నిర్మాణాలన్నీ సగంలో ఆగిపోయాయి. కొన్ని బిల్డింగ్ లు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఐఎఎస్, ఐపిఎస్, జడ్జీల భవనాలు, మంత్రులు భవనాలు, గెజిటెడ్ అధికారుల, నాన్ గెజిటెడ్ అధికారుల భవనాల నిర్మాణం ప్రారంభించాం....ఆ పనులన్నీ అర్థాంతరంగా నిలిపేశారు. శ్వేతపత్రం విడుదల చేసి రాజధాని ప్రస్తుత పరిస్థితపై ప్రజలకు వివరాలన్నీ తెలుపుతాం. ప్రజల్లో కూడా గత ప్రభుత్వం విధ్వంసంపై చర్చ జరగాలి. ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేయాల్సి ఉంది." అని సీఎం చంద్రబాబు తెలియజేశారు.

## తెలుగుజాతి గర్వంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి

'తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలనుకున్నాం. కేంద్రం 12 విద్యా సంస్థలను ఇచ్చింది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఐఐఎం, తాడేపల్లిలో ఎన్ఐటీ, ఒంగోలులో ఐఐటీ, విజయనగరంలో గిరిజన యూనివర్సిటీని... ఇలా ప్రాంతాల వారీగా నెలకొల్పాం. కానీ గత ప్రభుత్వం ఏదీ జగనివ్వలేదు..ముందుకు సాగనివ్వలేదు.

రాజధానిపై ఇష్టారీతిన బురదజల్లారు. నిత్యం విష ప్రచారం చేశారు...బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ అన్నారు...స్విస్ ఛాలెంజ్ లో మోసం అన్నారు. సింగపూర్ కన్సార్టియంపైనా విషం చిమ్మి తరిమేశారు. రాష్ట్రానికి మధ్యలో ఉండేలా ఎక్కడైనా రాజధాని పెట్టండని శివరామకృష్ణకమిటీ నివేదికలో చెప్పింది. దానికి అనుగుణంగానే 12 పార్లమెంట్ స్థానాలు ఒకవైపు...మరో 12 పార్లమెంట్ స్థానాలు ఇంకోవైపు ఉండేలా చూసి...గుంటూరు సెంట్రల్ గా అమరావతిని రాజధానిగా గుర్తించాం." అని సీఎం చంద్రబాబు వివరించారు.

## మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట

'మూడు రాజధానుల అని మూడు ముక్కలాట ఆడారు. పదేళ్ల తర్వాత రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. రాజధాని నిర్మాణానికి డబ్బులు ఎక్కడివి అని మాట్లాడారు. రైతులు ఇచ్చిన భూములే కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకుని 55 వేల ఎకరాలను సేకరించాం. 29 వేల మంది రైతుల్లో ఒక్కరు కూడా కోర్టుకు వెళ్లకుండా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. ఒక ప్రాజెక్టు కట్టాలంటే భూమి ఇవ్వడానికి ఇష్టపడని ఈ రోజుల్లో రాజధాని కోసం ముందుకు వచ్చి రైతుల భూమలు ఇచ్చారు.

రైతులు ఇచ్చిన భూములు, ప్రభుత్వ భూముల్లో రోడ్లు, బిల్డింగులు, ఇతర నిర్మాణాలు పోను మిగిలిన భూములు అమ్మితే రాజధానిని నిర్మించుకోవచ్చు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని నేను మొదటి నుండి చెప్తూనే ఉన్నా. ఇక్కడ వచ్చే ఆదాయమే రాజధాని నిర్మాణానికి సరిపోతుంది. రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు కూడా రాజధాని నుండి సంపద తోనే అమలు చేయవచ్చు...కానీ గత పాలకులు నిర్వీర్యం చేశారు.

## రాజధాని విధ్వంసంపై ప్రజలకు వివరిస్తాం...

"ఐదేళ్లు పట్టించుకోకపోవడంతో బిల్డింగులన్నీ బూజు పట్టాయి. కొన్నింటిని పగలగొట్టారు. రాజధానికి వ్యతిరేకంగా ఏమేం చేయాలో అన్నింటినీ చేశారు. కాపాడుకోవాలనుకున్న రైతులపైనా పోలీసులు ఏకపక్షంగా కేసులు పెట్టారు. నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లు తెచ్చిపెట్టిన మెటీరియల్ దోచుకెళ్లారు. రాజధానిలో గత ప్రభుత్వం ఎంతటి నష్టం కలిగించిందో ప్రజలకు వివరిస్తాం. బ్రహ్మాండంగా ఉండాల్సిన రాజధానిలో..ఇప్పుడు తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలతో కమ్మేసుకుంది. ఇవన్నీ బాగుచేస్తాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

రాజధాని నిర్మాణాలను ఉన్మాది నుండి దేవుడే కాపాడారు

"వైసీపీకి ఓట్లు వేసిన వారు కూడా ఎలాంటి వారికి ఓటు వేశారో ఆలోచించుకోండి. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటే భవిష్యత్ ఎలా ఉంటుందో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ విధానాలతోనే ప్రజల జీవితాలు మారుతాయి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి చేస్తాం. దీర్ఘకాలంలో ప్రజల జీవితాలకు వెలుగునిచ్చే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఓటేయడానికి క్యూలో అర్థరాత్రి వరకు ఓటర్లు నిలబడ్డారు.

ఇతర ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే వారు కూడా సొంత ఖర్చులు పెట్టుకుని వచ్చి ఓటు వేసి వెళ్లిపోయారు. ఐదేళ్ల విధ్వంసాన్ని భరించలేకనే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓట్లు వేశారు. ఎటువంటి అరమరికలు లేకుండా ప్రతి పనిని ప్రజల ముందు ఉంచుతాం. తప్పుడు పనులు చేసిన వారిని క్షమించం. రౌడీయిజాన్ని అణచివేస్తాం. రాజధానిలో జరిగిన నిర్మాణాలను ఉన్మాదిబారి నుండి దేవుడే కాపాడారు. రుషికొండను చదును చేసి రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టారు. పర్యావరణానికి విరుద్ధంగా ప్రవర్తించారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో అర్హత ఉందా అనేది ప్రజల్లో చర్చ జరగాలి. అప్పులు ఎంత చేశారో తెలీదు. అడ్డదిడ్డంగా సంతకాలు పెట్టిన అధికారులు ఎక్కడున్నారో తెలీదు. ఇవన్నీ సరిదిద్దాలి. రాష్ట్రానికి పూర్వవైభం తీసుకొస్తాం.. పునర్నిర్మిస్తాం. రాజధాని భూములను కూడా తాకట్టు పెట్టారేమో చూడాలి. లాలూచీ పడే అధికారలు ప్రవర్తన మార్చుకోవాలి. అందరి సహకారం, భాగస్వామ్యంతో రాజధాని నిర్మాణం జరుగుతుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

# త్వరలోనే జగన్ ఓదార్పు యాత్ర: కొడాలి నాని



విజయవాడ,మహానాడు:

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ త్వరలోనే ఓదార్పు యాత్ర చేస్తారని కొడాలి నాని పేర్కొన్నారు. టీడీపీ శ్రేణులు దాడులు చేసిన వారిని జగన్ పరామర్శిస్తారని వెల్లడించారు. నియోజకవర్గాల్లో వారం రోజులపాటు నేతల పర్యటనలు ఉంటాయన్నారు. ఓటమి ఒక మిరాకిల్ మాదిరి ఉందని, ఇంత మంచి చేసినా ఓటమి చెందడం నమ్మశక్యంగా లేదని చెప్పారు. సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారో చంద్రబాబు చెప్పాలని కొడాలి నాని డిమాండ్ చేశారు.




# అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి

- రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా సీనియర్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరితో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం రాజ్ భవన్ లోని దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రస్తుతం రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రోటెం స్పీకర్ గా ప్రమాణ స్వీకారం చేయడంపై మంత్రులు, శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రేపటి నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రోటెం స్పీకర్‌గా తన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహిస్తానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడిస్తూ ఈ సందర్భంగా ప్రోటెం స్పీకర్‌గా తనతో ప్రమాణస్వీకారం చేయిం చిన గవర్నర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గవర్నర్ చేత ప్రోటెం స్పీకర్‌గా ఎంపిక కాబడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి నియామక పత్రాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సెక్రటరీ జనరల్ శ్రీ. పిపికె. రామాచార్యులు సభలో చదివి వినిపించారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామ నారాయణ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర చౌదరి, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామా నాయుడు, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్, సవిత, ఎం.రాం ప్రసాద్ రెడ్డి, శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ, పి. అదితి గజపతి రాజు, బోండా ఉమా మహేశ్వరరావు, బోడె ప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాసులు, సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధి కారులు, అధికారులు, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర రెవెన్యూ శాఖను దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు అన్నివిధాలా కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతేగాక రెవెన్యూ శాఖలో జవాబు దారీ తనాన్ని పెంపొందించే విధంగా అవసమరైన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు.

చెప్పారు.భూరికార్డుల్లో ఎవరికి వారు నచ్చిన విధంగా మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీలో రెవెన్యూ రికార్డుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కోర్టు కేసుల సమర్థ నిర్వహణకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు విధానాన్ని తీసుకురానున్నట్టు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు సకాలంలో అందించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు.





రాష్ట్రంలో త్వరలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణకై ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.జూన్ 20వ తేదీ రెవెన్యూ దినోత్సవం సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు.

వివిధ రకాల సర్టిఫికెట్లకై ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో సర్టిఫికెట్ల జారీకి తగిన కార్యాచరణ చర్యలు తీసుకుంటామని

అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయిప్రసాద్,అజయ్ జైన్,రెవన్యూ శాఖకు చెందిన ప్రభాకర్ రెడ్డి,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన రవికుమార్,ఏపి రెవన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షలు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని మంత్రికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ ముగ్గురికీ బాబు ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

వస్తున్నందున, ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ఇబ్బందుల్లో పడవద్దని టహ చ్చరించినట్లు టీడీపీ నేతలే ఆరోపించిన విషయం తెలిసిందే.

ఇక రాజేంద్రనాథ్‌రెడ్డి పార్టీ కార్యకర్తగా పనిచేశారని టీడీపీ నేతలు అప్పట్లోనే ఆరోపించారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులిచ్చేందుకు వెళ్లిన టీడీపీ నేతలకు ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఒకవేళ ఇచ్చినా ఆ సమయంలో ఆఫీసులో ఉండేవారు కాదు. చివరకు టీడీపీ నేతలు డీజీపీ ఆఫీసులో డీఎస్పీ స్థాయి అధికారికి వాటిని ఇచ్చి వెళ్లిపోయిన దుస్థితి. అదే వైసీపీ నేతలు వస్తే లేచి నిలబడి ఫిర్యాదులు తీసుకునేంత ప్రేమ కనబరిచేవారు.

స్వయంగా చంద్రబాబునాయుడు అనేకసార్లు ఫోన్లు చేసినా తీయని నిర్లక్ష్యం ఆయనది. అలాంటి రాజేంద్రనాథ్‌రెడ్డిని అప్రాధాన్య శాఖకు బదిలీ చేయడంపై, పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అసలు ఆయనకు ఆ పోస్టింగ్ కూడా ఇవ్వడంపై చాలామంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు కొన్నేళ్లు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వరని తాము భావించామంటున్నారు.

జగన్‌రెడ్డి ఐదేళ్ల జమానాలో డీజీపీలను కూడా ఖాతరు చేయకుండా, జగన్ దన్ను చూసుకుని రెచ్చిపోయారన్న ఆరోపణలున్న సునీల్‌కు, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడంపై పార్టీ శ్రేణులు ఖుషీగా ఉన్నారు. సీఐడీని దుర్వినియోగం చేసి, టీడీపీ కార్యకర్తలను అమానుషంగా-అమానవీయంగా వేధించి, కేసులు పెట్టించిన సునీల్‌కు ఈ శాస్తి జరగాల్సిందేనని కార్యకర్తలు ఆనందిస్తున్నారు. కులం కార్డు అడ్డుపెట్టుకుని ఉనికి కాపాడుకుంటున్నారని అప్పట్లో ఆయనపై మాదిగ నేతలు విరుచుకుపడిన విషయం తెలిసిందే.

సోషల్‌మీడియా పోస్టింగుల పేరుతో కొన్ని డజన్ల మంది టీడీపీ కార్యకర్తలను వేధించిన సునీల్ బృందం అరాచకాలపై, టీడీపీ ఆనాడే ఆరోపణలు గుప్పించింది. అప్పటి రిటైరైన అడిషనల్ ఎస్పీ విజయ్‌పాల్‌ని తెచ్చి, టీడీపీ కార్యకర్తలను టార్చర్ చేశారని గుర్తు చేశారు. చివరకు గుంటూరు శంకర్‌విలాస్ యజమాని అయిన వృద్ధురాలిని కూడా విడిచిపెట్టకుండా, కేసులు నమోదు చేశారు. దానితో ఆమె అసలు రాష్ట్రం విడిచిపెట్టి వెళ్లిపోవలసి వచ్చింది.

ఇక ఎంపి రఘురామకృష్ణంరాజును కస్టడీ టార్చర్‌కు గురిచేసిన వైనం.. లోక్‌సభ స్పీకర్, సభాహక్కుల సంఘం వరకూ వెళ్లింది. రఘురామకృష్ణంరాజును కాళ్లపై కొడుతున్న వీడియోను, జగన్‌రెడ్డికి లైవ్‌లో చూపించి పాశవిక ఆనందం పొందారని రఘురామరాజు అప్పట్లోనే వెల్లడించారు. రాజును కస్టడీలో కొట్టినట్లు ఆసుపత్రి వర్గాలు కూడా ధృవీకరించడంతో, సునీల్ చిక్కుల్లో పడ్డారు. తాజాగా రఘురామకృష్ణంరాజు ఆ కేసులో సునీల్‌పై చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుత బదిలీల్లో సునీల్ కూడా ఉండటం, ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడం టీడీపీ శ్రేణులను తృప్తిపరిచినట్లు కనిపిస్తోంది.

ఇక జగన్‌రెడ్డి వీరాభిమానిగా, రెడ్డికులాభిమానిగా ఆరోపణలున్న రిషాంత్‌రెడ్డిని కూడా బదిలీ చేసి, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడంపై చిత్తూరు జిల్లా కార్తకర్తలు టపాసులతో సంబరం చేసుకుంటున్నారు. చంద్రబాబునాయుడు అంగళ్లులో ప్రచారానికి వెళ్లిన సందర్భంలో, వైసీపీ కార్యకర్తలు ఆయనపై రాళ్ల దాడి చేశారు.

ఆ ఘటనలో వైసీపీ కార్యకర్తలపై నామమాత్రపు కేసు కట్టిన రిషాంత్‌రెడ్డి.. దాడికి గురైన చంద్రబాబునాయుడుపై ఏకంగా హత్యాప్రయత్న కేసు నమోదు చేసి.. మీడియా ముందు కొచ్చి టీడీపీపైనే విమర్శలు గుప్పించిన 'జగనాభిమానం'పై అప్పుడే విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆదేశాలు పాటించి, వారి దయ వల్ల సంపాదించుకున్న ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ బాధ్యతలను కూడా, ఇప్పుడు బాబు సర్కారు తప్పించింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024

# ఎంసిసిడి సిఆర్ఎస్ విధానాన్ని ప్రామాణీకరించాలి

- వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు




మంగళగిరి,మహానాడు: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మరణాలకు గల కారణాల్ని తెలియజెప్పే వైద్య ధృవీకరణ పథకాన్ని జనన మరణాల్ని నమోదు చేసే సివిల్ రిజిస్ట్రేషన్ విధానంతో అనుసంధానం చేయడమే కాకుండా ప్రామాణీ కరించాల్సిన అవసరం కూడా ఉందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఇప్పటికే మార్గదర్శకాల్ని జారీ చేశారన్నారు. మెడికల్ కాలేజీల ఆసుపత్రులు, జిల్లా మరియు స్పెషలైజ్డ్ ఆసుపత్రుల్లో ఇప్పటికే ఎంసిసిడి స్కీం అమలవుతోందని, ఇప్పుడు సిఆర్ఎస్ పోర్టల్‌కు అనుసంధానం చేశారని ఆయన చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకనుగుణంగా మరణాలకు సంబంధించి కచ్చితమైన కారణాన్ని నమోదు చేసేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు




# గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

- ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి
- నిధుల వినియోగం, సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ అధికారులతో రెండున్నర గంటలపాటు సమీక్ష

విజయవాడ,మహానాడు

ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో పవన్ కళ్యాణ్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు సమీక్ష సమావేశం సాగింది.

ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం



జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబందించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకంలో నిధులను సద్విని యోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్ధతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కగా ఉండాలని ఆదేశించారు.

# సీనియారిటీకి పట్టం కట్టిన బాబు

- పాత పద్ధతికి భిన్నంగా..

మంగళగిరి,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు నియమించింది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న తిరుమలరావును.. కో ఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించారు.

పోలీసు దళాల అధిపతిగా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ద్వారకా తిరుమలరావు 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారికాగా.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారుల సీనియార్టీ లిస్ట్‌లో టాప్‌లో ఉన్నారు. ద్వారకా తిరుమలరావు గుంటూరు వాసి కాగా.. దేవాపురంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. తండ్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అధికారి కాగా.. ఆయనకు తిరుమలరావు సహా ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తిరుమలరావు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు.. కృష్ణ నగర్‌లోని మున్సిపల్ స్కూల్లో



ఐదో తరగతి వరకు చదువుకున్నారు. ఆ తర్వాత గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. సెంట్రల్ యూనివర్సిటీలో మేథ్స్‌లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తిరుమలరావు కొంతకాలం గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పని చేశారు.

తిరుమలరావు 1989లో ఆయన ఐపీఎస్‌రకు ఎంపికయ్యారు. ఆయన భార్య వైద్య విభాగంలో ప్రొఫెసర్ కాగా.. వారికి ఇద్దరు కుమార్తెలు. ఉమ్మడి రాష్ట్రంలో తొలుత ద్వారకా తిరుమలరావు కర్నూలు ఏఎస్పీగా.. అలాగే కామారెడ్డి, ధర్మవరం ఏఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా.. అనంతపురం, కడప, మెదక్ జిల్లాలకు పూర్తిస్థాయి ఎస్పీగా ఆయన విధులు నిర్వర్తించారు.

అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు తీసుకున్నారు. తిరుమల రావు చెన్నై సీబీఐలో కూడా విధులు నిర్వహించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా కీలకమైన బాధ్యతల్లో కూడా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా.. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

ఆ తర్వాత 2021 జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. ఇప్పుడు సీనియార్టీ ప్రకారం డీజీపీగా నియమితులయ్యారు.

# ఆ గోవులను కోర్టులో ప్రవేశపెట్టండి

- ఏపీ హైకోర్టు చరిత్రలో జంతువుల కోసం తొలిసారి హెబియస్ కార్పస్ పిటిషన్
- బంగారం దొరికితే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పాటించకుండా ఎవరికైనా ఇచ్చేస్తారా?
- గో సంతతి అక్రమ తరలింపుపై విజయవాడ పోలీసులపై మండిపడ్డ హైకోర్టు

విజయవాడ,మహానాడు:

విజయవాడ శివార్లలో బక్రీదు పండుగ ముందురోజు 195 సంఖ్యలో గోసంతతి అనుమానాస్పదంగా కనపడడం కల్లోలమైన విషయం విదితమే. పండుగ సందర్భంగా వధించేదుకు ఆ గోసంతతిని తీసుకెళు న్నారని హిందూ సంఘాలు ఆందోళన చేపట్టడం.. మహ్మదీయ మతపెద్దలు గోసంతతిని తమకు అప్పజెప్పాలని ఒత్తిడి చేసిన నేపథ్యంలో, పోలీసులు కేసు నమోదు చేస్తామని చెప్పి తాత్సారం చేసి, చివరగా తాము చేయగలిగింది ఏమీ లేదని చేతులెత్తేశారు.

ఈ విషయమై నగరానికి చెందిన తోట సురేష్ బాబు, గోపాల రావు అత్యవసర విచారణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషనర్ల తరఫున న్యాయవాది జె.వి.ఫణిదత్ చాణక్య వాదనలు వినిపిస్తూ, జంతువులకి కూడా మనుషుల మాదిరిగానే జీవించేహక్కు ఉందన్న సుప్రీం ధర్మాసనం తీర్పుని ఉటంకిస్తూ, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికేట్ ప్రకారం గోసంతతి లంపీ స్కిన్ వ్యాధితో బాధపడుతున్నాయని, శారీరకంగా దీనస్థితిలో ఉన్నాయని, వాటిని బహిరంగంగా ఉంచకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా, అవన్నీ 10సం.ల లోపు వయస్సు గలవని, వధించేందుకు అనర్హమైనవని, మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచకుండా, వాటి యొక్క సంక్షేమం పరిరక్షకుండా, పోలీసులు చట్ట వ్యతిరేకంగా






వ్యవహరిస్తూ గోసంతతిని ఎవరికీ తెలియని ఒక ప్రదేశంలో అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. మతపరమైన ఒత్తిళ్ళకి లొంగి పోలీసు నగర ఉన్నతాధికారులు సైతం చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అందువల్ల వాటిని సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచేలా ఆదేశాలివ్వాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ, మంగళవారం రాత్రే ఉమర్ ఫరూక్ అనే వ్యక్తికి గోసంతతి అప్పజెప్పామని తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయవాది ఫణిదత్, హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన తరువాత ఆదరబాదరాగా గోసంతతిని అప్పజెప్పారని తెలుపగా, ద్విసభ్య ధర్మాసనం తీవ్రంగా మండిపడింది.

195 సంఖ్యలో గోసంతతికి ఒక వ్యక్తి యజమాన్యం కోరితే, ఎటువంటి విచారణ చేపట్టకుండా, కనీసం ఫోన్ నంబరుగానీ, ఎటువంటి హామీని గానీ కోరకుండా, అడిగిన వారికి ఎలా అప్ప చెబుతారు? ఇంకేదైనా కేసులో బంగారం దొరికితే ఇలాగే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ పాటించకుండా ఎవరికైన ఇచ్చేస్తారా? అని నిలదీసింది.

ప్రస్తుతం జంతువుల స్థితిగతులని తెలుపుతూ వివరమైన ప్రమాణ పత్రం దాఖలు చేయాలని ఆదేశిస్తూ, ముఖ్య ప్రాధాన్యత కలిగిన కేసుగా పరిగణిస్తూ ఈనెల 20వ తేదీకి వాయిదా వేసింది. కాగా, జంతువులని ప్రవేశపెట్టమని కోరుతూ హెబియస్ కార్పస్ పిటీషన్ వేయడం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇదే ప్రథమం.

# టీడీపీని బీఆర్ఎస్ ఫాలో అవుతుంది

- ఏపీ నుండి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు
- నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ చేపట్టాలి
- గ్రేస్ మార్కులను కలపడంపై అనుమానాలు
- త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం
- జీవో 46 పై త్వరలోనే సబ్ కమిటీ నిర్ణయం
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,మహానాడు

నీట్ పరీక్ష నిర్వహణలో, ఫలితాల అంశంలో చాలామంది విద్యార్థులకు అన్యాయం జరిగింది,దీనిపై కేంద్రం స్పందించాలి. బాధ్యత గల అధికారులపై చర్యలు తీసుకోవాలి. Feb 9 నుండి నెలరోజుల పాటు దరఖాస్తులు అనుమతించింది కేంద్రం. వారం రోజులు అప్లై చేసే గడువు పొడిగించింది.

కొన్ని రాష్ట్రాల్లో పరీక్షల కంటే ముందే కొన్ని ఘటనలు జరిగాయి. జూన్ 14న ఫలితాలు రావాల్సి ఉంది.కానీ జూన్ 4న రిజల్ట్ ఇవ్వడంతో అనుమానాలు మరింత పెరిగాయి. విద్యార్థులు అనేక సంఘాలు ఆందోళన చేశాయి. 63 మంది విద్యార్థులకు ఒకే ర్యాంక్ రావడం మరింత అనుమానానికి దారితీసింది. నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ చేపట్టాలి. పోటీ పరీక్షల నిర్వహణలో ప్రధానంగా వైద్య విద్యలో అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. గ్రేస్ మార్కులను కలపడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. NDA సర్కార్ పూర్తి స్థాయిలో విఫలమైంది. నీట్ పై నమ్మకం కలిపించేలా వ్యవహరించాల్సిన అవసరం కేంద్రంపై ఉంది.

సింగరేణి ద్వారానే కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్నట్లు కిషన్ రెడ్డి చెబుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే చేయాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మరోసారి పునరాలోచన చేయాలి. కిషన్ రెడ్డి ఒక వైపు ప్రైవేట్ పరం చేయం అని అంటునే..మరోవైపు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే పనిలో కేంద్ర సర్కార్ ఉంది.

అన్ని బొగ్గు నిక్షేప సంస్థలు లాభాల్లో ఉన్నాయి. కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తున్నాడు. దానిపై ప్రధాని ని సీఎం రేవంత్ రెడ్డి కలిసి మాట్లాడతారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై పునరాలోచన చేసుకోండి. లేదంటే భవిష్యత్ లో ఒక్క సీటు కూడా రాదు. శాంతి భద్రతల విషయంలో సర్కార్ అలర్ట్ గా ఉంది. ఎవరు విఘాతం కలిగించిన సహించేది లేదు.

ఏపీ కొత్త ప్రభుత్వం నుండి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. టీడీపీ ని బీఆర్ఎస్ ఫాలో అవుతుంది. తెలంగాణ ప్రజలు మాకు పట్టం కట్టారు.. వారి ఆలోచన మేరకు పాలన ఉంటది. అడ్డగోలుగా బిఆర్ఎస్ నేతలు తీసుకున్నట్లుగా మేము తీసుకోము. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం.జోవో 46 పై త్వరలోనే సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. ఎటువంటి లీగల్ ఇష్యూస్ రాకూడదనే జాగ్రత్తగా ఉద్యోగ నియామక పక్రియ చేపడుతున్నాం.

# దుష్ట పరిపాలన పోయి ప్రజా పరిపాలన

- కూటమి పాలనలో కష్టాలుండవు
- వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్

ఉయ్యూరు,మహానాడు:

ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలకు ఇక కష్టాలు ఉండవని మాజీ ఎమ్మెల్సీ, సర్పంచ్, పంచాయితీరాజ్ చాంబర్స్ సంఘం అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. దుష్టపాలన పోయి ప్రజాపాలన వచ్చిందన్నారు. ఆంధ్ర–తెలంగాణకు చెందిన సర్పంచ్, పంచాయితీరాజ్ చాంబర్ సంఘాల సభ్యులు రాజేంద్రప్రసాద్‌ను ఉయ్యూరులోని ఆయన ఆఫీసులో కలసి సన్మానించారు.

ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... ఆంధ్ర రాష్ట్రంలో దుష్ట పరిపాలన పోయి ప్రజా పరిపాలన వచ్చిందని, చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఏ విధంగా అభివృద్ధి చేయాలా అనే ఆలోచనలో ఉన్నారని, దానికి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కూడా మద్దతుగా నిలవాలని రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు వంపుగడవల ఫ్రాన్సిస్, పంచాయతీరాజ్







ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు(అరకు), బొర్ర విజయ మనోహరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ (పాడేరు) (రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (ప్రకాశం జిల్లా), సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లు కొండయ్య (కడప జిల్లా)ప్రకాశం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, ప్రకాశం జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు వీరభద్రాచారి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజుల పాటి ఫణి, ( తెలంగాణ నుండి వచ్చిన చేవెళ్ల బీసీ సెల్ అధ్యక్షుడు శివ గౌడ్ ),వల్లూరి కిరణ్,జంపాన తేజ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారంల 20, జూన్ 2024

# విద్యాశాఖ ప్రక్షాళనకు లోకేష్ రూట్ మ్యాప్

- కార్యసాధకుడు లోకేష్..
- విధ్వంసకుడు జగన్‌కు వ్యత్యాసమిదే!
- బాధ్యతలు చేపట్టకముందే విద్యాశాఖ ప్రక్షాళనకు లోకేష్ రూట్ మ్యాప్



**అమరావతి,మహానాడు:**

అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు ఒకవైపు... కూల్చివేతలు, విధ్వంసంతో పాలన ప్రారంభించిన నేత మరో వైపు... యువనేత లోకేష్, మాజీ సిఎం జగన్ నడుమ స్పష్టమైన వ్యత్యాసాన్ని రాష్ట్రప్రజలు బేరీజు వేసుకుంటున్నారు.

2019 ఎన్నికల్లో విజయం సాధించాక ప్రజావేదిక కూల్చి వేతతో కక్షపూరిత రాజకీయాలకు తెరలేపారు నాటి ముఖ్యమంత్రి జగన్. ప్రజలకు సేవ చేయాలంటే కేవలం అధికారం మాత్రమే సరిపోదు... మంచి చేయాలన్న మనసు కూడా ఉండాలి. సచివాలయంలో బాధ్యతలు చేపట్టకముందే పేద విద్యార్థుల కష్టాల గురించి ఆలోచించారు యువనేత నారా లోకేష్.

ఈనెల 15వతేదీన తన నివాసంలో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన తొలి సమీక్షలో ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వడం లేదని తెలుసుకున్న మంత్రి లోకేష్... పుస్తకాల్లేకుండా విద్యార్థులు ఎలా చదువు కొనసాగిస్తారని ప్రశ్నిస్తూ తక్షణమే టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పాటు బ్యాక్ ప్యాక్ కూడా అందించాలని ఆదేశించారు.

ఇందుకోసం రూ.33కోట్లు ఖర్చవుతుందని అధికారులు తెలుపగా, ఎంత ఖర్చయినా పర్వా లేదు, విద్యార్థులకు తక్షణమే పుస్తకాలు, కిట్స్ అందించాలని అన్నారు.

ఈ మేరకు 3రోజుల్లోనే జిఓ నెం.28ని విడుదల చేసి, త్వరలో పుస్తకాల పంపిణీకి యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ కారణంగా యువత జీవితాలు నాశనమవుతున్న విషయాన్ని యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూసిన లోకేష్.. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీల్లో గంజాయి, డ్రగ్స్ వాడకం ఉక్కుపాదం మోపేలా విద్యా, పోలీసు శాఖల ఉన్నతాధికారులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

సర్కారీ స్కూళ్లలో మౌలిక సదుపాయాలకు గత ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా నిలిపివేయగా, ఏడాదిలోగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని లోకేష్ ఆదేశించారు. ఉపాధ్యాయులకు అనవసరమైన పనిభారాన్ని తగ్గించి కేవలం బోధనపై మాత్రమే దృష్టిసారించి విలువలతో కూడిన విద్య అందించేలా చర్యలు చేపడుతున్నారు.

గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన మధ్యాహ్న భోజన పథకాన్ని సమూల ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించారు. సరస్వతీ నిలయాలుగా విరాజిల్లాల్సిన విశ్వవిద్యాలయాలను జగన్ పాలనలో నీచరాజకీయాలకు నిలయంగా మార్చారు. అయిదేళ్లలో భ్రష్టు పట్టిన యూనివర్సిటీలను సమూలంగా ప్రక్షాళన చేసి, జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో పైకి తీసుకువెళ్లడానికి మంత్రి లోకేష్ ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు.


ప్రొఫెసర్ రిక్రూట్మెంట్‌కి సంబంధించి ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకొని సాధ్యమైనంత త్వరగా ఖాళీలను భర్తీచేయడానికి కసరత్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మూసేసిన స్కూల్స్ ను తెరిపించి పేద విద్యార్థులకు విద్యను దగ్గర చేయాలని సంకల్పించారు. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించి కాలేజీల్లో నిలచి పోయిన సర్టిఫికెట్లను విద్యార్థులకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మనసుంటే మార్గం లేకపోదన్న నానుడిని నిజం చేస్తూ బాధ్యతలు స్వీకరించకముందే విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు మంత్రి నారా లోకేష్. అనుకున్న పని పూర్తయ్యే వరకు వెంటపడటం లోకేష్ నైజం. ఈ విషయాన్ని పసిగట్టిన అధికారులు ఆయన ఆలోచనలకు తగ్గట్లుగా సకాలంలో పనులు పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## నీటిపారుదల వ్యవస్థను

# తిరిగి గాడిలో పెడతాం


- పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన అవినీతిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం
- గత ప్రభుత్వం నీటిపారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది
- ఏడాదిలో పూర్తవ్వల్సిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం పదేళ్ళు వెనక్కి నెట్టింది
- పోలవరం సహా ఇతర నీటిపారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం
- కాలువలు,డ్రైన్లలో తూడు తొలగింపు, డీసిల్టింగ్ పనులకు తొలి దస్త్రంపై సంతకం
- రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి,20 జూన్,మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడైన జాతీయ ప్రాజెక్టైన పోలవరం ప్రాజెక్టు ఏడాది లోగా పూర్తి కావాల్సి ఉండగా గత ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్టు పనులను అస్తవ్యస్తం చేసి పదేళ్ళు వెనక్కి నెట్టిందని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామా నాయుడు ఆరోపించారు.

గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ బ్లాకులో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా రామానాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ముఖ్యంగా ఏడాది వ్యవధిలో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పదేళ్ళకు వెనక్కి నెట్టిందని ఆరోపించారు.



అదే విధంగా 2019కి ముందు పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులకు కేంద్ర ప్రభుత్వం రీఇంబర్సు మెంట్ కింద విడుదల చేసిన నిధులను వేరే అవసరాలకు మళ్ళించిందని అన్నారు. సియంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి క్షేత్ర స్థాయి పర్యటనగా పోలవరం సందర్శించారంటే పోలవరం ప్రాజెక్టుకు ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నారో తెలుస్తోందని పేర్కొన్నారు.

పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం, అవినీతిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం ప్రాజెక్టులో భాగమైన డయఫ్రమ్ వాల్ కొట్టుకు పోయిందని హైదరాబాదు ఐఐటి నీతి ఆయోగ్ కు నివేదిక ఇచ్చిందని తెలిపారు.

మరలా దానికి మరమ్మత్తులు చేయాలన్నా కనీసం 440 కోట్ల రూ.లు అవుతుందని ఒకవేళ కొత్తగా నిర్మించాలన్నా సుమారు 990 కోట్ల రూ.లకు పైగా వ్యయం అవుతుందని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.దీనిపై సవివరంగా సమీక్షించి మరమ్మత్తులు చేయాలా లేక కొత్తగా నిర్మించాలా అనేదానిపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రంలోని రైతాంగానికి తక్షణ ఉప శమనం కలిగించేందుకు వీలుగా వివిధ ఏటిగట్లు పటిష్టీకరణ,షట్టర్లు,గేట్లు వంటివాటి మరమ్మత్తుల నిర్వహణ వాటి పటిష్టీకరణకు అధికారులకు ఆదేశాలిచ్చామని జలవనరుల శాఖమంత్రి రామానాయుడు చెప్పారు.

కాలువలు,డ్రైన్లలో గుర్రపు డెక్క,తూడు తొలగించేందుకు తగిన పనులు చేట్టేందుకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశామని అన్నారు.గత ప్రభుత్వం లాకులు,షట్టర్లకు మరమ్మత్తులు చేయలేదని కనీసం వాటికి గ్రీజు కూడా పూయలేదని మంత్రి రామానాయుడు ఆరోపించారు.

అంతకు ముందు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇఎన్సి నారాయణ రెడ్డి,జలవనరుల శాఖ సలహాదారు పూర్వపు ఇఎన్సి ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీధర్ ఇంకా పలువురు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 14 రకాల పంటలకు

# మద్దతు ధర పెంపు



- వారణాసిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి
- గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో రూ.7,453 కోట్లతో చెరో 500 మెగావాట్ల సామర్థ్యంతో ఆఫ్‌షోర్ పవన విద్యుత్ ప్రాజెక్టు లు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**ఢిల్లీ,మహానాడు:**

మోదీ నాయకత్వంలోని కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి, జొన్న, పత్తి సహా 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది.

క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే, సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వరి పంటకు కనీస మద్దతు ధరను రూ.117 అదనంగా పెంచడంతో.. క్వింటాల్ ధాన్యం ధర రూ.2300కు చేరింది.

**తాజా పెంపుతో పలు పంటల మద్దతు ధరలు (క్వింటాల్) ఇలా..**

వరి (సాధారణ రకం) రూ.2,300, వరి (గ్రేడ్-ఎ)- రూ.2,320, జొన్న (హైబ్రిడ్) రూ.3,371, జొన్న (మాల్దండి) 3,421బీ సజ్జలు రూ.2,625, రాగులు 4,290, మొక్కజొన్న రూ.2,225, వేరుశెనగ 6,783, పొద్దుతిరుగుడు విత్తనాలు రూ.7280, నువ్వులు రూ.9,267, సోయాబీన్ (పసుపు) 4,892,పెసలు రూ.8,682, పత్తి (మధ్యరకం) రూ.7,121, పత్తి (లాంగ్ స్టెపెల్) రూ.7,521, కంది రూ.7,550, మినుము రూ.7,400కి చేరాయి.

మహారాష్ట్రలోని విధావన్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ డీప్ డ్రాఫ్ట్ పోర్టును రూ.76,200 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇది పూర్తయితే ప్రపంచంలోనే టాప్- 10 పోర్టుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ పోర్టు నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పది లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నట్లు అంచనా.

గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో మొత్తం రూ.7,453 కోట్లతో చెరో 500 మెగావాట్ల సామర్థ్యంతో ఆఫ్‌షోర్ పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే, వారణాసిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.2,869.65 కోట్లతో కొత్త టెర్మినల్ భవనం నిర్మాణంతో పాటు రన్‌వేల విస్తరణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించింది.





# నా గెలుపు కార్యకర్తలు పెట్టిన భిక్ష

- హెల్త్ డిపార్ట్మెంట్‌లో జగన్ చేసిన లీలలు అన్నీ ఇన్నీ కావు
- ఆరోగ్య శాఖలో రూపాయి బిళ్ళ లేదు
- పరిమితులకు లోబడి పార్టీని విస్తరిస్తాం
- ప్రతి కార్యకర్తకు బీజేపీ అండగా ఉంటుంది
- ఏపీ వైద్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం,మహానాడు:**

"నా గెలుపు కార్యకర్తలు పెట్టిన భిక్ష. ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు. గల్లీ, ఢిల్లీలో ఉన్నవారిని నాయకులను చేసింది కేవలం బీజేపీ మాత్రమే " నని ధర్మవరం ఎమ్మెల్యే, ఏపీ వైద్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

తన శాఖలోని పరిస్థితులను ప్రస్తావిస్తూ.. జగన్ వైద్య శాఖను తూట్లు పొడిచి ఖాళీ ఖజానా ఇచ్చి వెళ్లారన్నారు. రాష్ట్రంలో పరిస్థితుల దృష్ట్యా కొన్ని పరిమితులకు లోబడి పార్టీని విస్తరిస్తామని చెప్పారు.

ఇంకా సత్యకుమార్ యాదవ్ ఏమన్నారంటే...

పదవుల కోసం ఎదురు చూపులు అవసరం లేదు. ప్రతి కార్యకర్త ఏదో ఒక రోజు ఎమ్మెల్యే, ఎంపీ అవుతారు. అనేక విషయాలను పరిగణనలోకి తీసుకుని, సామాన్య కార్యకర్తకి సైతం బీజేపీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తుంది. పదవుల్లో ఇవాళ మేము రేపు మరొకరు.

బీజేపీ ప్రాబల్యం తగ్గిందని ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రయోజనం లేదు. భగభగ మండే సూర్యుడు నరేంద్ర మోడీ మళ్లీ గెలిచారు. పదేళ్లపాటు మోడీ ప్రధానిగా ఉన్నారు. అప్పటి ఓట్లే ఇప్పుడూ వస్తే ఆదరణ ఎలా తగ్గినట్లు? అవినీతికి వ్యతిరేకంగా అభివృద్ధి దిశగా ఏపీ ప్రజలు ఓట్లు వేశారు. పులివెందులకు ఒక వైపు.. ధర్మవరం మరో వైపు జమ్మలమడుగు కాషాయం అయ్యింది.

వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్య శాఖను, అనారోగ్య శాఖగా మార్చారు. ఆరోగ్య శాఖలో రూపాయి బిళ్ళ లేదు. అంతా అప్పులే. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారులు చెబుతుంటే నమ్మలేకపోయా. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించారు. జగన్ హెల్త్ డిపార్ట్మెంట్‌లో చేసిన లీలలు అన్నీ ఇన్నీ కావు. ఆరోగ్య శాఖ మంత్రిగా నాకు ప్రజలు బాధ్యతలు అప్పగించారు. కానీ ఖజానాలో మాత్రం చిల్లిగవ్వ లేదు. ఈ శాఖలో వేల కోట్లు అప్పులు ఉన్నాయి. ప్రజలు ఆరోగ్యం కోసం శాయశక్తుల పని చేస్తా.

ప్రభుత్వ భాగస్వామిగా బీజేపీ ఉంది. కొన్ని పరిమితులకు లోబడి పార్టీని విస్తరిస్తాం. ప్రతి కార్యకర్తకు బీజేపీ అండగా ఉంటుంది. ఈ స్థాయిలో తనను ఉంచిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు.





# బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్

- బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు దస్త్రంపై తొలి సంతకం
- ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపుపై రెండో సంతకం
- వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి
- త్వరలో బిసి కమీషన్ ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

**అమరావతి,20 జూన్,మహానాడు:**

రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకంతో రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమం,ఇడబ్ల్యుఎస్ మరియు చేనేత జౌళి శాఖల మంత్రిగా సంజీవిరెడ్డి సవిత బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బిసి స్టడీ సర్కిళ్ళలో ఉచిత డీఎస్సీ కోచింగ్,ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి,ద్వితీయ సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారని,ఆయన అడుగుజాడల్లో వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్‌పై తొలి సంతకం చేశానన్నారు.

అదే విధంగా 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించనున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్‌ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు.

ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు,హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారానికి ఒక్కసారైనా సచివాలయ ఉద్యోగులు,రాష్ట్ర ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులానికి చెందిన మహిళకు వెనకబడిన తరగతుల మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

విభజన నాటికి రాష్ట్రంలో ఉన్న32 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను 106 కి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదే అన్నారు. రాష్ట్రం బాగుండాలనే తపన కలిగిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. దేశానికి బీసీ నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం మరియు ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము,చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, ఆశాఖ కమిషనర్ ఎమ్.ఎమ్ నాయక్, బీసీ కార్పొరేషన్ ఎండి జి.సి.కిషోర్ కుమార్,బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కృష్ణ మోహన్, బీసీ సంఘాల నాయకులు,చేనేత కళాకారులు తది తరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సవిత ముఖ్య కార్య దర్శి సునీతతో కలిసి మూడవ బ్లాకులోని లేపాక్షి ఎంపో రియంను సందర్శించారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024

## దాల్ సరస్సు ఒడ్డున
# మోదీ అంతర్జాతీయ యోగా



(వెంకట్)

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేటి నుంచి 2 రోజుల పాటు జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు.. మూడోసారి ప్రధాని అయిన తర్వాత నరేంద్ర మోదీ.. జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. కాగా, శుక్రవారం జూన్ 21 ఇంటర్నేషనల్ యోగా దినోత్సవం.. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జమ్మూ కాశ్మీర్‌లో జరుపుకోనున్నారు. శ్రీనగర్ లోని దాల్ సరస్సు ఒడ్డున ఆయన యోగా దినోత్సవాన్ని జరుపుకోనున్నారు.

యోగా దినోత్సవానికి ముందు ప్రధాని మోదీ ఈ రోజు సాయంత్రం 6 గంటలకు యువతతో ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీనగర్‌లోని షేర్-ఎ-కశ్మీర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.

ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటీవలి కాలంలో కొన్ని ఉగ్రవాద ఘటనలు కూడా చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దృష్ట్యా, మొత్తం శ్రీనగర్‌ను రెడ్ జోన్‌గా మార్చారు.. షేర్-ఎ-కశ్మీర్ ఇంటర్నేషనల్ సెంటర్, దాల్ సరస్సు చుట్టూ పక్షులు కూడా తిరగ లేనంతగా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

కాగా, ప్రధాని తన పర్యటనలో జమ్మూ కాశ్మీర్‌కు 1500 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టు లను బహుమతిగా ఇవ్వనున్నారు. అనంతరం జూన్ 21న ఉదయం 6:30 గంటలకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారు.

2015 నుంచి ప్రతి ఏటా యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకలకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తున్నారు.

ఢిల్లీ, చండీగఢ్, డెహ్రాడూన్, రాంచీ, లక్నో, మైసూర్, న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంతో సహా పలు ప్రతిష్టాత్మక ప్రదేశాలలో యోగా దినోత్సవ వేడుకలకు ఆయన నాయకత్వం వహించారు.

ఈ ఏడాది యోగా దినోత్సవం థీమ్ 'యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ', వ్యక్తిగత, సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించడంలో దాని ద్వంద్వ పాత్రను హైలైట్ చేస్తుంది.. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు స్థాయి భాగస్వామ్యాన్ని, యోగా వ్యాప్తిని ప్రోత్సహిస్తుందని పీఎంఓ తెలిపింది.





## మహిళల పారిశ్రామిక
# ఎదుగుదలకు రోడ్ మ్యాప్

**చిన్న, మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి,జూన్ 20:

రాష్ట్ర చిన్న ,మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ రాష్ట్ర సచివాలయంలోని ఐదవ భవనంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు.

కుటుంబ సమేతంగా సచివాలయం చేరుకున్న మంత్రి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టి తొలుత శాఖాపరమైన ఫైల్స్ పై సంతకాలు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో నిర్వహిస్తానని మంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి కొత్తగా మూడు శాఖలను సమన్వయం చేస్తూ ఏర్పాటు చేసిన ఈ శాఖల ద్వారా రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటు, ఎన్నారైల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి, డ్వాక్రా గ్రూప్ మహిళల పారిశ్రామిక ఎదుగుదలకు ఒక రోడ్ మ్యాప్ ను త్వరలోనే రూపొందించడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు.

ఇరవై ఆదర్శ మండలాలకు పది లక్షల రూపాయల చొప్పున నిధులు, ఎస్సీ, ఎస్టీ,ఎస్ హెచ్‌జిలకు అందుబాటులో ఉన్న నిధులతో వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రెండు ఫైల్స్ పై బాధ్యతలు స్వీకరిస్తూ తొలి సంతకాలు చేశాను అని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ప్రిన్సిపల్ కార్యదర్శి శశి భూషణ్ కుమార్,పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## రేవంత్ రెడ్డికి జాబ్ కేలండర్
# విడుదల చేయడం చేతకాదు

- ఆయన పీ ఆర్ స్టంట్ లలో బిజీ గా ఉన్నారు.
- కాంగ్రెస్ కు నిరుద్యోగ యువత అరిగోస
- ఒక్కో ప్రాంతానికి ఒక్కో కట్ ఆఫ్ మార్కు ఇవ్వడం ఏమిటి ?
- 46ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇపుడు వెనక్కి పోవడం ఏమిటి ?
- బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:


అన్నం పెట్టే వాడికి సున్నం పెట్టడం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది. కాంగ్రెస్ నిరుద్యోగ యువత అరిగోస పుచ్చుకుంటున్నది. మార్పు కోసం కాంగ్రెస్ కు నిరుద్యోగ యువత అవకాశం ఇచ్చింది. మార్పు కోసం ఓటేసిన పాపానికి నిరుద్యోగ యువత ను కాంగ్రెస్ వేధిస్తోంది. ఇపుడు కాంగ్రెస్ తీరుతో అన్ని వర్గాలు రోడ్డు ఎక్కుతున్నాయి. ఎన్నికల కోడ్ పేరిట అన్నిటిని కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదా వేసింది. ఇపుడు కోడ్ పోయింది అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీని నెరవేర్చడం లేదు. నిరుద్యోగులకు జాబ్ కేలండర్ విడు దల చేస్తామన్నారు ..ఏమైంది ? గ్రూప్ 2లో 783 పోస్టులు యిచ్చి చేతులు దులుపుకున్నారు ..2 వేల పోస్టులు ఇవ్వాలి. గ్రూప్-3లో మరో మూడు వేల ఉద్యోగాలకు నోటిఫికెషన్లు ఇవ్వాలి. రేవంత్ రెడ్డికి జాబ్ కేలండర్ విడుదల చేయడం చేతకాదు ..ఆయన పీ ఆర్ స్టంట్‌లలో బిజీగా ఉన్నారు. మెగా డీఎస్సిలో 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. జీవో 46 పై ప్రతిపక్షం లో ఉండగా కాంగ్రెస్ ఏం చెప్పింది.. ఇపుడేం చేస్తోంది ? జీవో 46 పై సీఎస్‌కు నా ఫిర్యాదు ఇవ్వాలని వెళితే అపాయింట్మెంట్ ఇవ్వ లేదు. నేను గోడ మీద పిర్యాదును అతికించి వచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు.

కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా గవర్నర్ వాళ్ళను ప్రభుత్వ ఏర్పాటుకు పిలవక పోతే రేవంత్ రెడ్డికి భాధ ఉంటుందా లేదా? అలాగే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థులు తగిన మార్కులు వచ్చినా ఉద్యోగాలు ఇవ్వక పోవడం ఏమిటి తెలంగాణ లోని ఒక్కో ప్రాంతానికి ఒక్కో కట్ ఆఫ్ మార్కు ఇవ్వడం ఏమిటి ?

బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 46 తెచ్చి ఉండవచ్చు ..మళ్ళీ అధికారంలోకి వస్తే దాన్ని రద్దు చేస్తామని కే టీ ఆర్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ జీవో 46 ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇపుడు వెనక్కి పోవడం ఏమిటి ? అనేక చట్టాలు మార్చుకుంటున్నపుడు జీవోలు మార్చుకుంటే తప్పు ఏమిటి? మాది ఉద్యమ పార్టీ. ఉడుం పట్టుతో నిరుద్యోగుల తరపున పోరాడతాం.

# దళారుల అక్రమ మట్టి దందా

- ప్రజా ప్రతినిధులతో, ఎస్.అర్.ఎస్.పి అధికారులతో బేరం
- మెడికల్ కాలేజీకి మట్టి పర్మిషన్ తీసుకున్నది గోరంత.. కానీ తరలిస్తున్నది కొండంత.
- నాడు బి.అర్.ఎస్ మంత్రి కనుసన్నల్లో.. నేడు కాంగ్రెస్ మంత్రి కనుసన్నల్లో మట్టి దందా.
- మట్టి మాఫియాతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లు గండి కొడుతున్న మంత్రి పొన్నం మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యమేమిటో..?
- ఎల్.ఎం.డి నుండి అక్రమంగా తరలిస్తున్న మట్టి దందాను తక్షణమే నిలుపుదల చేయాలి.
- బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి డిమాండ్



కరీంనగర్ :

కరీంనగర్ తలాపున ఉన్న లోయర్ మానేర్ డ్యామ్ నుండి దళారులు, కాంట్రాక్టర్ అక్రమంగా మట్టిని తరలిస్తూ అందులో రోజు వచ్చే ఆదాయం నుండి స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఎస్.అర్.ఎస్.పి అధికారులకు దళారులు ముడుపులు ముట్టజెప్పి బేరం కుదుర్చుకొని మట్టిని అక్రమంగా తరలిస్తూ మట్టి దందాకు తెరలేపి ప్రతిరోజు లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

కరీంనగర్ లోని మెడికల్ కాలేజీ పనుల కోసమై మట్టి అవసరం కాగా సదరు దళారిలు, కాంట్రాక్టర్ సంబందిత ఇరిగేషన్ శాఖ అధికారులతో పర్మిషన్ తీసుకొని ఎల్.ఎం.డి నుండి మట్టిని తరలించేందుకు ఒప్పందం చేసుకున్నారని, ఆ దళారిలు ఒక కాంట్రాక్టర్‌తో చేతులు కలిపి మెడికల్ కాలేజీకి ఎంతైతే మట్టి అవసరం ఉందో అంత మట్టిని తరలించాక కూడా ఇంకా అదనంగా ప్రతి రోజు మట్టిని తరలిస్తూ దళారిలు, కాంట్రాక్టర్ జేబులు నింపుకోవడమే కాకుండా ఎస్.అర్.ఎస్.పి అధికారులైన ఈ.ఈ, ఏ.ఈ లకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రతి రోజు ముడుపులు ముట్టజేప్పుతూ బేరం కుదుర్చుకొని దళారులు, కాంట్రాక్టర్ దందా కొనసాగిస్తూ అక్రమంగా ప్రతి రోజు లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని మంత్రి పొన్నం ప్రభాకర్ మౌనంగా ఉండడం వెనుక అనేక అనుమానాలు రేకేతిస్తున్నాయని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

గత ప్రభుత్వంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కనుసన్నల్లో అతని అనుచరులు మట్టి దందాను నడిపి అక్రమంగా కోట్లు సంపాదించిన విషయం అందరికి విదితమేనని,

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కనుసన్నల్లో మట్టి దందా నడుస్తుంటే చూస్తూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని బేతి మహేందర్ రెడ్డి వాపోయారు.

మెడికల్ కాలేజీ పనుల కోసం మట్టి పర్మిషన్ తీసుకున్నది గోరంత అయితే అక్రమంగా మట్టిని తరలిస్తున్నది మాత్రం కొండంత అని, ఇలాగే ఎల్.ఎం.డి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయంలో సదరు దళారీలు, కాంట్రాక్టర్, ఎస్.అర్.ఎస్.పి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా మట్టి దందాను తక్షణమే నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని, లేనిపక్షంలో కోర్టులను ఆశ్రయించి బీజేపీ ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.



## చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై
# ఆసక్తి పెంచుదాం...

- 2047 విజన్ డాక్యుమెంటుకు అనుగుణంగా పని చేద్దాం
- ప్రతిభ ఉన్న వారిని తగిన విధంగా ముందుకు తీసుకువెళ్దాం
- ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ, మహానాడు:

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులు పని చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.తనకు కేటాయించిన శాఖలపై వరుస సమీక్షల్లో భాగంగా పవన్ కళ్యాణ్ గురువారం సాయంత్రం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విజన్ 2047కు అనుగుణంగా భవిష్యత్ ఇన్నోవేషన్ కు అనుగుణంగా పిల్లలను తగిన నైపుణ్యవంతులుగా తీర్చేదిద్దే ప్రయత్నం వేగంగా సాగాలని స్పష్టం చేశారు. పిల్లలకు శాస్త్ర సాంకేతిక అంశాలపై ఆసక్తి కల్పించడంపై ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల్లో చాలా ప్రతిభ ఉంటుందని దానిని వెలికితీసేలా భారీ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని సూచించారు. పిల్లలను పూర్తి స్థాయిలో నైపుణ్యవంతులుగా తయారు చేయడమే కాకుండా వారు శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరం అయిన ప్రోత్సాహం అన్ని విధాలుగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు పూర్తి స్థాయిలో జరగాలని దీనివలన రాబోయే తరాల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని చెప్పారు. శాఖపరమైన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఎస్ఆర్ఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని అధికారులు తెలిపారు. కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువద్దామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

# గుజరాత్ తరహాలో ఏపీ పారిశ్రామికాభివృద్ధి

- పారిశ్రామిక, వాణిజ్య & ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్

అమరావతి, జూన్ 20:

పారిశ్రామిక వృద్ధిలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన గుజరాత్ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు.

గుజరాత లో ఉన్న గిఫ్ట్ సిటీ తరహాలో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా గిఫ్ట్ సిటీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. గురువారం ఉదయం 9.00 గంటల సమయంలో వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్‌లో రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పర్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తామన్నారు. దేశ విదేశాలకు చెందిన పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు





రాష్ట్రానికి తరలి వచ్చేలా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామన్నారు. పెండింగ్లో ఉన్న పారిశ్రామిక రాయితీలను వెంటనే విడుదల చేస్తామన్నారు. 2014-19 మరియు 2019-24 మధ్యకాలంలో జరిగిన ఎంఓయూలన్నీ రియలైజ్ అయ్యేవిధంగా మరియు ఆయా పరిశ్రమలన్నీ రాష్ట్రంలో స్థాపించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కర్నూల్లో హైకోర్టు బెంచ్ను కూడా



ఏర్పాటు చేస్తామన్నారు

**వేద మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు చేపట్టిన మంత్రి టి.జి**

గురువారం ఉదయం 9.00 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రిగా టి.జి. భరత్ బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం నాల్గో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాధ్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్చాలతోను ఘనంగా స్వాగతం పలికారు.

పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి శోడషోపచార పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు ఎండి యువరాజ్, అదనపు సెక్రెటరీ మోహన్ రావు మరియు పరిశ్రమలు & వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖకు చెందిన పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్ప గుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024



## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించాలి

- బ్రాహ్మణ పరిషత్ మాజీ చైర్మన్ కేవీ రమణాచారి

హైదరాబాద్, మహానాడు:

బ్రాహ్మణులు అగ్రవర్ణాలకు చెందినప్పటికీ, ఈ కులంలో అనేకమంది పేదవాళ్లు ఉన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేశారు. బ్రాహ్మణుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అర్చకులను ప్రతి నెల దూపదీప నైవేద్యం ద్వారా కేసీఆర్ ఆదుకున్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలి.

బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ స్కాలర్ షిప్ ను విడుదల చేయాలి. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయడంపై క్యాబినెట్‌లో చర్చించాలి. అసెంబ్లీ సమావేశాల వరకు అయినా నిధులు కేటాయించాలి

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పనిచేసే కింది స్థాయి ఉద్యోగులకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించకపోతే, బ్రాహ్మణ సంఘాలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసే ప్రయత్నం చేస్తాము.



### బ్రాహ్మణ పరిషత్‌కు కొత్త పాలకవర్గం ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్సీ సురభి వాణీదేవి



బ్రాహ్మణుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారు. బ్రాహ్మణుల గురించి ఆలోచించింది కేసీఆర్మాత్రమే. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పి.వి.నరసింహారావు బ్రాహ్మణులను ఆదుకున్నారు. ప్రభుత్వాలు మారితే పథకాలు మంచిగా అమలు కావాలి. ఇప్పుడు వున్న పరిస్థితుల్లో ప్రభుత్వం మారితే పథకాలు ఆగిపోతున్నాయి.

బ్రాహ్మణుల దగ్గర మేధాసంపత్తి తప్ప ఆస్తులు లేవు. చాలా మంది బ్రాహ్మణులు ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. మన దేశంలో బ్రాహ్మణుల పరిస్థితి దయనీయంగా వుంది ప్రభుత్వం నుండి బ్రాహ్మణులకు మద్దతు ఉండాలి.

విదేశాల్లో వున్న బ్రాహ్మణ విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే స్కాలర్ షిప్ విడుదల చేయాలి.

### బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలి : బిఆర్ఎస్ నేత జి .దేవి ప్రసాద్

రమణాచారి బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ అయ్యాక అనేక మంది పేద బ్రాహ్మణులకు న్యాయం జరిగింది. అనేక మంది పేద బ్రాహ్మణ విద్యార్థులు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా విదేశాలకు వెళ్లారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పింది. బ్రాహ్మణ పరిషత్ లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు.

విదేశాల్లో చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్ షిప్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పేద బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలి. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.





## ఆలయాల పవిత్రతను కాపాడేందుకు సమిష్టి కృషి

- ఆలయాల ప్రతి సెంటు భూమినీ పరిరక్షిస్తాం
- గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా విధుల నిర్వహణ
- ధూప దీప నైవేద్య పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ. 10 వేలకు పెంపు
- ఆలయాల పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ
- బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఈ రెండు దస్త్రాలపైనా సంతకాలు
- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఎన్‌టీఆర్ జిల్లా:

ధర్మో రక్షతి రక్షితః.. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందనే గొప్ప మాటల్ని నమ్ముతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాల పవిత్రతను కాపాడేందుకు, ఆలయాల ప్రతి సెంటు భూమినీ పరిరక్షించేందుకు సమష్టిగా కృషిచేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనరేట్‌లో గురువారం ఉదయం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ధూప దీప నైవేద్య పథకం కింద అర్చకులకు ఇచ్చే మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచి, శ్రేయోనిధి నుంచి అందించే దస్త్రంతో పాటు ఆలయాల పవిత్రతను, ఔన్నత్యాన్ని కాపాడేలా ఆలయ పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణ, అనుమతులకు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సంబంధించిన దస్త్రంపైనా మంత్రి సంతకాలు చేశారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశీస్సులతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, పాలక వర్గాల నుంచి వచ్చిన వారికి, శ్రేయోభిలాషులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.మ్యానిఫెస్టో, కూటమి ప్రణాళికలోని అంశాలను ప్రాధాన్యంగా శాఖ అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలిపారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి సలహాలు తీసుకోవడం జరిగిందని.. ఇదే విధంగా దేవుని ఆశీస్సులు, ప్రధాన పీఠాధిపతులు, మఠాధిపతుల ఆశీస్సులతో ఈ శాఖ పూర్తి స్థాయిలో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 26 వేలకుపైగా ఆలయాలున్నాయని.. ఆలయాల ఆస్తులు, ఆదాయాల నిర్వహణలో లోపాలను సరిదిద్ది ప్రక్షాళన చేయనున్నామని తెలిపారు. ఆలయాల పవిత్రతను, హిందూ ధర్మాన్ని కాపాడుతూ అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో తిరుమల నుంచి ప్రక్షాళన ప్రారంభమైందని పేర్కొన్నారు. పాలక వర్గాల ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. సచివాలయంలో పూర్తిస్థాయి కార్యాలయం పనులు సాగుతున్నాయని.. జులై 3 తర్వాత ఇది అందుబాటులోకి వస్తుందని.. అందువల్లే కమిషనరేట్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్-1 టి.చంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్-2 కె.రామచంద్ర మోహన్‌లతో పాటు ఉన్నతాధికారులు ఎం.రత్నరాజు, చంద్రశేఖర్ ఆజాద్, ఆర్‌జేసీలు సుబ్బారావు, మూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు, వివిధ ఆలయాల ఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రంగా... సవివరంగా... సముచితంగా..

- రోజుకి 10 గంటలు చొప్పున సమీక్షలు,
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖలవారీ సమీక్ష సమావేశాలు
- శాఖాపరమైన విషయాలు అవగాహన పరచుకుంటూ... ప్రాధాన్యాంశాలు నోట్ చేసుకుంటూ సాగిన సమావేశాలు
- ఉన్నతాధికారులకు సముచిత గౌరవం ఇస్తూ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల పరిశీలన
- శాఖలపై తన ఆలోచనలను ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్
- పంచాయతీల్లో పారదర్శక పాలన... మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టీకరణ
- అటవీ సంరక్షణకు చట్టాలు కఠినంగా అమలు... పర్యావరణ పరిరక్షణపై దిశానిర్దేశం

విజయవాడ, మహానాడు:

ఒక దాని తర్వాత మరొకటి... తన శాఖల పనితీరును వినమ్రంగా, వివరంగా అధికారులను అడిగి తెలుసుకుంటూ, శాఖల స్వరూపం, వాటి పనితీరును అర్థం చేసుకుంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశాలు సాగు తున్నాయి. శాఖాపరమైన సమీక్షలు అంటే గణాంకాలు వినడం, శాఖలపై లక్ష్యాలను నిర్దేశించి మళ్లీ కలుద్దాం అని చెప్పడం కాకుండా, కాస్త సమయం ఎక్కువ తీసుకుంటూనే శాఖల సమగ్ర పనితీరు మీద ఆయన దృష్టి సారించారు.

బుధవారం ఉదయం బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి ఆయనకు కేటాయించిన పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల పని తీరును పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. రోజుకు 10 గంటల చొప్పున సమీక్షలు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థల పాలన, మౌలిక వసతుల కల్పన, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ఆలోచనలను వెల్లడించారు.

### కూలంకషంగా చర్చలు

క్షేత్రస్థాయిలో ప్రజలకు శాఖాపరంగా అందుతున్న ప్రయోజనాలు, ఆయా శాఖల్లోని అసలు వాస్తవాలను లోతుగా వెళ్లి సమీక్ష చేయడంతో పవన్ కళ్యాణ్ కృతకృత్యులయ్యారు. రెండు రోజుల్లో సుమారు 20 గంటల పాటు ఏకధాటిగా ఆయన సమీక్షలు చేస్తూ అన్ని శాఖలపై పట్టు సాధించే దిశగా తొలి అడుగులు దిగ్విజయంగా వేశారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, శాస్త్ర, సాంకేతిక శాఖల కీలక బాధ్యతలు తీసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు... బాధ్యతలు తీసుకున్న నిమిషం నుంచే శాఖల పనితీరుపై దృష్టి సారించారు. శాఖల పనితీరును, క్షేత్రస్థాయిలోని



వాస్తవాలను ఆసాంతం వింటూ వాటిలోని సందేహాలను అడిగి తెలుసుకుంటున్నారు. తనకు స్వతహాగా తెలిసిన అంశాలను అధికారుల వద్ద ప్రస్తావిస్తూ శాఖల్లోని విషయాలను లోతుగా అధ్యయనం చేస్తున్నారు.

### జిజ్ఞాసతో కూడిన సమీక్షలు

విద్యార్థిలా అన్నీ తెలుసుకుంటాను... మీరు బోధించాలి అని తొలి సమీక్షలోనే - పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. తాను చేపట్టిన శాఖల్లోని విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస, అవగాహన సాధించాలనే పట్టుదల ఆయనలో కనిపించాయి. శాఖలపై పవన్ కళ్యాణ్‌కి ఉన్న ఆలోచనలు, ప్రజా ప్రయోజనాన్ని కాంక్షిస్తూ చెప్పిన మాటలు ఉన్నతాధికారులను సైతం ముగ్ధులను చేస్తోంది.

అదే సమయంలో శాఖాపరంగా సూటిగా ప్రశ్నలు వేసి విషయాలు రాబట్టడం గమనార్హం. తన ఆలోచన సరళిని పంచుకుంటూ, దానికి అనుగుణంగా గ్రామీణ వ్యవస్థలో పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, అటవీ చట్టాలను ఉదహరిస్తూ పవన్ కళ్యాణ్ శాఖల్లోని పరిస్థితిని అడిగి తెలుసు కుంటున్నారు. చట్టాలకు అనుగుణంగా, వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని, చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పని చేద్దామని మార్గదర్శకం చేస్తున్నారు. ప్రతి అంశం పూర్తిగా చట్ట పరిధిలో ఉండేలా సమష్టిగా పని చేద్దామని స్పష్టం చేస్తున్నారు.

### రక్షిత మంచి నీరు... రహదారి కల్పన

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రక్షిత మంచి నీటి సరఫరా చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి వేయించి నీటిని సరఫరా చేయడం కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేయాలని స్పష్టంగా చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలకు రోడ్డు అనుసంధానం మెరుగు పడాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికతో రావాలని ఆదేశించారు.

సీనియర్ ఐఏఎస్ అధికారులు, గ్రూప్ 1, 2 అధికారులను గౌరవిస్తూ శాఖల్లో తనకు తెలియని విషయాలు ఉంటే, తన దృష్టికి తీసుకురావాలని దానికి అనుగుణంగానే ముందుకు వెళ్దామని చెబుతున్నారు. దాదాపు శాఖల్లోని అన్ని విషయాల మీద అధికారులు చేస్తున్న ప్రజెంటేషన్ ను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా పరిశీలించారు. తన సందేహాలను నివృత్తి చేసుకుంటు న్నారు. దీంతో శాఖలపై చాలా కాలం తర్వాత సమీక్షలు సంతృప్తిగా సాగాయని భావన వ్యక్తమవుతోంది.

కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, గ్రామీణ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితిని కూలంకషంగా సమీక్ష చేస్తున్నారు. గురువారం ఉదయం గ్రామీణాభివృద్ధి శాఖలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ తీరు, క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ పరిస్థితిని పవన్ కళ్యాణ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### గ్రామ సభల నిర్వహణ పరిస్థితులపై ఆరా

పంచాయతీల్లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సభల నిర్వహణ ప్రొటోకాల్ అనుసరించి జరిగేలా చూడాలని చెప్పారు. సోషల్ ఆడిట్ వివరాలను పక్కాగా నమోదు చేయాలని, అప్పుడే సభల నిర్వహణ పక్కగా ఉంటుందని చెప్పారు. మొదటిరోజు సమీక్షలో భాగంగా పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం సందర్భంగా గ్రామ పంచాయతీలకు రావాల్సిన సీనరేజ్ ఛార్జీలు, వాటి వసూళ్ల తీరుపై ఆరా తీశారు.

ఏ మేరకు వసూలు అవుతున్నాయో సమగ్ర నివేదిక ఇవ్వా లని ఆదేశించారు. ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలకు పూర్తిస్థాయిలో దక్కేలా అధికారుల పనితీరు ఉండాలని, ఆ నిధులు ఎలా ఖర్చు అవుతున్నాయో కూడా పర్యవేక్షణ పక్కగా జరపాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పంచాయతీల ఆర్థిక పరిస్థితి, అక్కడ నిర్వహించాల్సిన అభివృద్ధి పనులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎంత మేర పెండింగ్ ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.

అవసరం అయితే నిధుల విడుదలకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మాట్లాడదామని అధికారు లకు చెప్పారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మేజర్, మైనర్ పంచాయతీల్లో ప్రాధాన్యత అంశాలను మొదటగా గుర్తించి వాటిపై పని చేద్దామని చెప్పారు. ఎప్పటికప్పుడు సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశమయితే అసలు వాస్తవాలు తెలుస్తాయని ఈ దిశగా ఆలోచన చేయాలని చెప్పారు.

### గతంలో తన దృష్టికి వచ్చిన విషయాలపై ఆరా

గతంలో పవన్ కళ్యాణ్ సర్పంచుల సమావేశంలో అలాగే గ్రామాల అభివృద్ధిపై జరిగిన పలు సమావేశాల్లో ఆయన దృష్టికి వచ్చిన విషయాలను అధికారులను స్వయంగా అడిగి తెలుసు కుంటున్నారు. అధికారులు చెబుతున్న అన్ని విషయాలను వింటూ.. వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకుంటున్నారు. సచివాలయాలపై గ్రామ సర్పంచులకు ఆజమాయిషి లేని విషయాలను, సచివాలయ వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా ఉందా..? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

పంచాయతీల్లో వీధి దీపాలు లేకపోవడం, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడానికి గల కారణం, గ్రామీణులకు రక్షిత మంచినీరు పూర్తిస్థాయిలో అందించేందుకు ముందున్న దారులు వెతకాలని, దీనిపై నివేదికలు సిద్ధం చేసి తన ముందు ఉంచాలని పవన్ కళ్యాణ్ శాఖాధిపతులకు చెప్పారు. నివేది కలు సిద్ధమైన తరువాత వాటి అమలుకు ఎలాంటి ప్రణాళికతో పనిచేయాలి అనేది నిర్ణయిద్దామని సూచించారు.

### అటవీ శాఖపై ప్రత్యేక దృష్టి

కీలకమైన అటవీశాఖపై సమీక్ష సందర్భంగా పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం ఎంత? పెంపుదలకు అటవీ శాఖ చేసిన ప్రయత్నం ఎంత? ఎందుకు రాష్ట్రంలో అడవులు క్రమంగా క్షీణిస్తున్నాయన్న విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తుపాన్ల నుంచి తీరాన్ని రక్షించే మడ అడవులు ధ్వంసం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటి సంరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

మడ అడవులు ధ్వంసం చేసే వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లో మడ అడవుల రక్షణ, పెంపుదలకు కట్టుబడి పనిచేయాలని వాటి కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్ రూపొం దించాలని ఆ శాఖ అధికారులకు ప్రత్యేకంగా చెప్పారు. పర్యావరణ సంబంధిత అంశాలపై సంగ్రంగా చర్చించారు.

### ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం

గురువారం ఉదయం ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ విభాగంతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. శాఖల్లో చేయాల్సిన పనులు, వాటికి కావాల్సిన నిధుల గురించి అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరాలను అందించారు.

పనులను ప్రాధాన్య పద్ధతిలో పూర్తి చేసేందుకు వాటిని విభజించాలని, తర్వాత అవసరం అయ్యే పనులు ప్రజలకు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. వీటిని ప్రత్యేకంగా గుర్తించి నివేదిక రూపంలో ఇవ్వాలని కోరారు. పెండింగ్ బిల్లులు, మధ్యలో ఆగిపోయిన ఇంజినీరింగ్ పనుల మీద అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరాలను సమర్పించారు.

సాయంత్రం శాస్త్ర, సాంకేతిక శాఖాధికారులతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై మరింత ఆసక్తి కలిగించడానికి అధికారులు తగిన విధంగా ప్రదర్శనలు, పోటీలు నిర్వహించాలని ఈ సంద ర్భంగా సూచించారు.

ప్రస్తుతం శాఖ పని తీరు, శాఖ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని కలిగించేందుకు, భవిష్యత్తులో అవసరం అయ్యే కొత్త టెక్నాలజీపై మక్కువ పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

రెండు రోజులుగా వరుసగా చేసిన సమీక్షలు ఆయా శాఖల అధికారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా చాలా కాలం తర్వాత శాఖల ప్రగతి, జరిగిన పనులు, చేయాల్సిన అభివృద్ధిని అమాత్యుడికి తెలియజేసే అవకాశం వచ్చినందుకు ఆయా శాఖాధికారుల్లో ఆనందం కనిపించింది. ఉప ముఖ్య మంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ కనబరిచిన ఆసక్తి, చేసిన సూచనలు మిన్నగా ఉన్నాయనే భావన అందరిలో కలిగించింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024

### తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో

## ఘనంగా భువనమ్మ జన్మదిన వేడుకలు



**మంగళగిరి,మహానాడు:**

నిజం గెలవాలి టీం సభ్యులు ఆధ్వర్యంలో నారా భువనమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూ పేదవారికి అండగా ఉంటూ ముందుకు సాగుతున్న భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నిజం గెలవాలి టీం సభ్యులు. భువనమ్మ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రజలంతా చైతన్యం పొందారని నిజాన్ని గెలిపించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజం గెలవాలి కోఆర్డినేటర్, శాసన మండలి సభ్యులు అనురాధ, కో కోఆర్డినేటర్ వాలంటీర్ల ఇంచార్జ్ రవి నాయుడు, మీడియా కోఆర్డినేటర్ జస్వంత్ కాసర నేని, టీం సభ్యులు శ్రీధర్, రంజిత్, బాబి, విజయ్, పత్తిపాటి శ్రీనివాస్, ప్రణీత్, ప్రదీప్, వంశీ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రమణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి బ్రహ్మం చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




### విద్యార్థుల జీవితాలతో

## ఆడుకోవద్దు

- ఆరునెలలైనా జాబ్ కేలండర్ ఎందుకివ్వలేదు?
- గ్రూప్ 3కి 3 వేల ఉద్యోగాలు కలుపుతామన్న మాట నిలబెట్టుకోవాలి
- ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- గ్రూప్స్ అభ్యర్థులు నిరుద్యోగులు నిర్వహించిన ఇందిరా పార్క్ కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటించిన బిఆర్ఎస్

**హైదరాబాద్,మహానాడు:**

విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు.. విద్యార్థులతో ఆడుకున్న ప్రభుత్వాలు బాగుపడ్డట్టు చరిత్రలో లేదు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు విద్యార్థులు నిరుద్యోగులు గుణపాఠం చెబుతారు. వంద రోజుల్లో చేస్తానన్నా హామీలు అమలు చేసి తీరాల్సిందే నని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇంకా ఎర్రోళ్ల ఏమన్నారంటే.. గ్రూప్ 1కు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ కు అవకాశం ఇవ్వాలి. గ్రూప్ 2కు 2 ఉద్యోగాలు, గ్రూప్ 3కి 3 వేల ఉద్యోగాలు కలుపుతామన్న మీ మాట నిలబెట్టుకోవాలి.

పరీక్షకు పరీక్షకు మధ్య 2 నెలల గ్యాప్ ఉండాలి. జూలైలో డీఎస్సీ నిర్వహిస్తున్నారు. ఆగస్టు 7,8న గ్రూప్ 2 ఉంది. 7 రోజుల గ్యాప్ మాత్రమే ఉండడంతో ఒత్తిడితో సంగీత అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది. ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలిస్తామని, జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలలైనా జాబ్ కేలండర్ ఎందుకివ్వలేదు? హామీని నిలబెట్టుకోవాలి.

25 వేల పోస్టులతో కాకుండా 11 వేల పోస్టులతో డీఎస్సీ ఎందుకు ప్రకటించారు? మొత్తం 25 వేల పోస్టులతో మా డీఎస్సీ నిర్వహించాలి. ఇచ్చిన హామీలు అన్ని అమలయ్యేదాకా విద్యార్థుల తరఫున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఏడాదిలోపే కాంగ్రెస్ పార్టీ పై అన్ని వర్గాల వ్యతిరేకత వచ్చింది. విద్యార్థుల సమస్యల పట్ల హరీష్ రావు గారు మాట్లాడితే, మా పార్టీ నాయకులు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే ప్రజల సమస్యలు పరిష్కరించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి. ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం, బెదిరింపులకు పాల్పడడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ... తప్పుడు హామీలు, అబద్ధపు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను రోడ్లమీదకు ఈడ్చింది. ఏడాది కూడా పూర్తి కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది. అన్ని వర్గాల ప్రజలు సో కార్డు ప్రజాపాలన పట్ల ఆగ్రహంతో ఉన్నారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టేది లేదు. విద్యార్థుల తరఫున గొంతెత్తి పోరాటం చేస్తాం. నిరుద్యోగుల పక్షాన నిలబెడితాం. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. విద్యార్థులు, నిరుద్యోగుల తరుపున పోరాటం చేసేందుకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది.

## నా భాషా ద్వేషపాలన పోరాటం ఫలించింది

- కూటమికి భగవంతుడు మనోబలం ఇవ్వాలి
- ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు
- అవనిగడ్డలో రఘురామరాజుకు ఘన స్వాగతం

**అవనిగడ్డ,మహానాడు:**

భాషా ద్వేష పాలనకు వ్యతిరేకంగా తాను చేపట్టిన పోరాటం సఫలమయిందని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అన్నారు. గురువారం అవనిగడ్డ వచ్చిన ఆయనను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షణ కోసం గత ప్రభుత్వంపై తాను చేపట్టిన పోరాటం ప్రజలు గమనించి, తమ భావాన్ని ఓటు రూపంలో చెప్పి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అద్భుతమైన విజయం అందించారన్నారు. ప్రజల



ఆకాంక్షలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం సుపరిపాలన అందించేలా భగవంతుని ఆశీస్సులు లభించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వర రావు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, కోడూరు మండల జనసేన అధ్యక్షులు మర్రె గంగయ్య, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.





- రూ.2.31 కోట్ల అంచనా వ్యయంతో 10 టూరిజం బోట్లను కొనుగోలు చేసే ఫైలుపై తొలి సంతకం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

### పర్యాటక కేంద్రంగా

## ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతాం

**అమరావతి, జూన్ 20:**

సహజసిద్ధమైన ప్రకృతి అందాలతో అలరారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

గురువారం సాయంత్రం 5.50 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం రెండో బ్లాక్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు



సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రూ.2.31 కోట్ల అంచనా వ్యయంతో 10 టూరిజం బోట్లను కొనుగోలు చేసే ఫైలుపై తొలి సంతకం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతంతో మరియు సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో అలరారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్యాటక పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. పర్యాటకం మరియు కళల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మరియు పర్యావరణ హితమైన పర్యాటకాన్ని అభివృద్ధి పర్చాలనే ఆలోచన ఉన్నటు వంటి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ నేతృత్వంలో రాబోయే ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దుతామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని వనరులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి మరియు రాయలసీమ ప్రాంతాల్లో ప్రకృతి శోభతో అలరారే విస్తారమైన అటవీ ప్రాంతంతో పాటు ఎన్నో ప్రముఖ దేవాలయాలు కూడా రాష్ట్రంలో ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో సహసిద్దంగా ఉన్న ఇటు వంటి వనరులను అన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రంలో పర్యావరణ పర్యాటకం, ఆలయ పర్యాటకం, అడ్వెంచర్ పర్యాటకం అభివృద్ధితో పాటు పర్యాటక బోట్ల సౌకర్యాన్ని కూడా పెద్ద ఎత్తున మెరుగు



పరుస్తామన్నారు.

అదే విధంగా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణకు ఎన్నో అందమైన లొకేషన్లు, ప్రాంతాలు ఉన్నాయని, సినీ రంగ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన స్టూడియోల నిర్మాణానికి రాష్ట్రం ఎంతో అనుగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణానికి, మౌలిక వసతుల మెరుగు సినీ రంగ ప్రముఖులు, నిర్మాతలు రాష్ట్రానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన ఆహ్వానించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైందని, పర్యాటకానికి విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వ పాలసీ ఉండటం వల్ల దేశ విదేశాల నుండి రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య పూర్తిస్థాయిలో తగ్గిపోయిందన్నారు. ప్రత్యేకించి విదే పర్యాటకుల సంఖ్య 63 శాతానికి పడిపోయిందన్నారు.

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా పర్యాటక నిధులను సొంత ప్రయోజనాల కోసం వాడుకోవడం జరిగిందన్నారు. పర్యాటక కేంద్రాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను సొంత ప్రయోజనాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పర్యాటక నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన విమర్శించారు.

### వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు చేపట్టిన మంత్రి కందుల దుర్గేష్

గురువారం సాయంత్రం 5.50 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

మంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణ కుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేద మంత్రాల మధ్య శాస్త్రోత్తంగా ఆ భగవంతునికి శోడషోపచార పూజలు జరిపిన తదుపరి తమ సీటులో



ఆసీనులయ్యారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి మరియు ఏపీ టూరిజం డెవలప్మెంట్ అథారిటీ సీఈవో కన్నబాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి, ఏపీటీడీఏ డైరెక్టర్లు కనకదుర్గ, గోపాల నాయుడు, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ చైతన్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ శేషసాయి మరియు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.







## ఈ మూడు సమాజం కోసం పుట్టిన పార్టీలు

- నేతలు నియోజకవర్గ ప్రజల కోసం పని చేయాలి
- బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,మహానాడు:**

కూటమి మీద ఉన్న విశ్వాసంతో మనందరిని ప్రజలు ఆశీర్వదించారు. గత పాలన లో రాజధాని లేని రాష్ట్రాన్ని చేశారు. బటన్ నొక్కి పథకాలు ఇస్తున్న అనే అహంకార ధోరణి ఉన్న పాలనతో ప్రజలు విసుగుచెందారు. పొత్తులో భాగంగా ఎవరైతే సీటు ఆశించి, రాకపోయినా కూటమి కోసం ప్రతి ఒక్కరు పని చేశారు.

ఈ మూడు పార్టీ ల కలయిక సమాజం కోసం పుట్టిన పార్టీ లు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో దేశ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంటుంది. ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయం అన్న నినాదంతో ఉన్న టీడీపీ. సమాజంలో ఇబ్బంది వివక్షత కి గురవుతున్న ప్రజలకి జనసేన అండగా నిలిచింది.

మూడు పార్టీ ల నినాదంతో ఒక్కటై రాష్ట్ర అభివృద్ధికి అవసరమని ప్రజలు గమనించారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పాలన అందించటానికి కూటమి ముందుకి వచ్చిన నేపథ్యంలో ప్రజలు శ్రీకారం చుట్టారు. ప్రజల ఆకాంక్ష ఏదైతే ఉందో అది నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్వర్తించేలా కృషి చేస్తుంది.

కూటమి లో ఉన్న ప్రజా ప్రతినిధులు, ఓటమి చెందిన నేతలు కానీ వారి నియోజకవర్గ ప్రజలు కోసం పని చేయాలి. దేశ అభివృద్ధి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర బీజేపీ నాయకులు అమిత్ షా, మోదీ ఆశయాలు ఏవైతే ఉన్నాయో వాటి కోసం నిరంతరం కృషి చేస్తారు. గెలుపు కోసం కష్ట పడిన ప్రతి కార్యకర్తకి నా ధన్యవాదాలు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 21, జూన్ 2024



# దళితులకు చంద్రబాబు పెద్ద పీట

- **హోంమంత్రి పదవిని దళిత ఎస్సీ మహిళకు ఇవ్వడం గర్వకారణం**
- **టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య ఆశీర్వాదం తీసుకున్న హోంమంత్రి**
- **శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తిగా కట్టుబడి పనిచేస్తా: వంగలపూడి అనిత**

**అమరావతి:**

రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించేందుకు ఆమె ఛాంబర్‌కు వెళ్లిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను చూసిన ఆమె గౌరవ ప్రదంగా ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరు రాష్ట్రంలో శాంతి భద్రతలపై చర్చించారు.

మాజీ పోలీస్ అఫీసర్‌గా వర్లరామయ్య ఆమెకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో గౌరవ ప్రదమైన రాష్ట్రంలోనే కీలకమైన శాఖగా ఉన్న హోంమంత్రి పదవిని దళిత ఎస్సీ మహిళకు



ఇవ్వడం గర్వ కారణంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. దళితులకు చంద్రబాబు పెద్ద పీట వేశారన్నారు. చంద్ర బాబు అప్పగించిన గురతర బాధ్యతను సక్రమంగా పాటిస్తూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపడ టంలో.. ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్ట డంలో కీలక పాత్రను పోషించాలని హోంమంత్రికి సూచించారు.

డ్రగ్స్, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాల న్నారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి.. సీఎం చంద్రబాబు తనపై నమ్మకంతో అప్పగించిన హోం మంత్రి పదవికి ఎటువంటి మచ్చరాకుండా, రాష్ట్రంలో శాంతి భద్రతల పరి రక్షణకు పూర్తిగా కట్టుబడి పనిచేస్తానని ఆమె తెలియజేశారు.

**రాజధాని మహిళా రైతులను అభినందించిన వర్ల రామయ్య**

హోంమంత్రి ఛాంబర్ నుండి బయటకు వస్తున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను రాజధాని మహిళా రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజధానికోసం వారు చేసిన అలుపెరగని పోరాటాలను గుర్తు చేస్తూ మహిళా రైతులను వర్ల రామయ్య అభినందించి కొని యాడారు. రాజధానికై వారు చేసిన పోరాటాన్ని మెచ్చు కున్నారు. టీడీపీ గెలుపులో రాజధాని మహిళా రైతుల పాత్ర కీలకమన్నారు. రాజధాని రైతుల అకుంఠిత దీక్షను చంద్రబాబు ఎంతగానో మెచ్చుకున్నారన్నారు.

రాజధాని రైతుల అలుపెరగని పోరాట ఫలితమే నేడు రాజధానిలో జరుగుతున్న పనులకు ప్రతిరూప మన్నారు. త్వరలోనే రాజధాని రైతుల ఆశలు, రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నేరవేర్చేలా రాజధాని రూపుదిద్దు కుంటోందన్నారు. చంద్ర బాబు కృషితో రాజధాని నిర్మాణంగా వేగంగా జరుగుతుందని తెలిపారు. మును ముందు దేశంలోనే గొప్పరాజధానుల్లో ఒకటిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని అమరావతిలాగే అందరిని ఆకర్షించే రాజధానిగా ఏపీ రాజధాని అమరావతి మారబోతుం దని వర్ల రామయ్య పేర్కొన్నారు.

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనాను సత్కరించిన వర్ల రామయ్య, టీడీపీ నేతలు**

రాష్ట్రంలో అరాచక మూకల పీచమణిచే ఎన్నికలు ప్రశాంత వాతావరంలో సజావుగా జరిగేలా సహకరిం చిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనాను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య నేతృత్వంలో ఆపార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగడానికి ముకేష్ కుమార్ మీనా




చేసిన కృషి అద్భుతమన్నారు. ముకేష్ కుమార్ మీనాతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా సహకరించిన అధికారులను చంద్రబాబు మెచ్చుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆయనకు దుశ్శాలువాతో సత్కరించి, సన్మానించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ.. ఓటర్ వెరిఫికేషన్‌లో పారదర్శకతతోపాటు.. ఎన్నికల నోటి ఫికేషన్ దగ్గర నుండి ఎన్నికలు పూర్తై.. ఫలితాలు వచ్చే వరకు ఎటువంటి మేజర్ ఘటనలు చోటుచేసు కోకుండా.. దేశంలోనే అత్యధిక పోలింగ్ జరిగేలా చూడటంలో మీనాగారి కృషి ఎనలేనిదని కొని యాడారు.

ఇటువంటి అధికారులతోనే దేశంలో ప్రజా స్వామ్యం నిలబడుతుందని.. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోగలుగుతున్నారన్నారు. ప్రజాస్వామ్య పరి రక్షణలో కీలక భూమిక పోస్తున్న ఇవంటి అధికారులు అందరికి ఆదర్శమని వర్ల రామయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్ రామకృష్ణ, బుచ్చి రామ్ ప్రసాద్, కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఓ యాభై శ్వేత పత్రాలు ప్రకటించాలి!



భోగాది వెంకట్రాయుడు

ఏదైనా ప్రభుత్వ ప్రమేయానికి సంబంధించిన ఒక అంశం పై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించడం కోసం విడుదల చేసే ప్రకటన ను "శ్వేత పత్రం " అంటారు . శ్వేత పత్రం అనే పదం కంటే , "వైట్ పేపర్ " అనే పదం బాగా పాపులర్ కూడా . మొత్తం ప్రభుత్వం తరఫున శ్వేతపత్రంను అధికారికం గా విడుదల చేస్తారు కనుక బీ సాధారణం గా ఇందులో అసత్యాలు ఉండవు .

నిజానికి , ఈ వైట్ పేపర్ సంస్కృతి బ్రిటన్ లో 1920 వ సంవత్సరం లోనే వాడుకలోకి వచ్చింది. అప్పటి బ్రిటిష్ ప్రధాని చర్చిల్ తొలిసారిగా ఈ శ్వేత పత్రాన్ని విడుదల చేశారు.కెనడాలో అయితే, ఒక విధాన నిర్ణయాన్ని మంత్రి వర్గం ముందుగా ఆమోదించి, దానికి పార్లమెంట్ అనుమతి తీసుకుని, అప్పుడు ప్రజల కోసం విడుదల చేస్తారు.

మనదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రహస్యం ఎక్కువ. ఎక్కడ, ఎందుకు, ఎలా, ఎంత దోపిడీ చేసేదీ ప్రజలకు తెలవనివ్వరు. అందుకని, ఆ అంశం పై శ్వేత పత్రం వేయండి, ఈ అంశం పై శ్వేత పత్రం విడుదల చేయండి అంటూ ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తూ ఉంటాయి.

ఇక ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తేబీ ఈ శ్వేత పత్రాల ప్రచురణ పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఆసక్తి మెండు అనే చెప్పాలి . సంస్కరణలు చేపట్టాలి అనుకున్నప్పుడు , శ్వేత పత్రాలతో ఆయన ప్రజలకు ఆయా అంశాలపై మెరుగైన అవగాహన కల్పించే ప్రయత్నాలు ఆయన చేసిన సందర్భాలు గతం లో కూడా ఉన్నాయి .

ఆ అనుభవంతో ఆయన ఇప్పుడు ఓ యాభైకి తక్కువలేని శ్వేత పత్రాలతో ప్రజల ముందు కు రావాలి.

ఎందుకంటె , 2019 జూన్ నుంచి 2024 జూన్ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారాలను కబ్జా చేసిన వారి వ్యవహార శైలి ప్రతిదీ రహస్యమే. ప్రతిదీ అనుమానాస్పదమే .ప్రతిదీ అభ్యంతరకరమే. ప్రతిదీ బరితెగింపే.

అందుకే 151 సీట్లను 2019లో కట్టబెట్టిన పార్టీకి ఇప్పుడు 11 మాత్రమే విదిల్చారు. అక్కడికీ ప్రజల ఆగ్రహం చల్లారినట్టు లేదు .

తమ పట్ల ఇంతటి ప్రజాగ్రహానికి కారణం తమ దుశ్చర్యలు, తమ దోపిడీలు, తమ దౌర్జన్య చర్యలు, రక రకాల నామధేయాలతో రాష్ట్రం పై దండెత్తిన తమ రామకృష్ణారెడ్డిలు, పోలీసులతో చేయించిన అరాచకాలు, యథేచ్ఛగా బొక్కేసిన ఇసుక , కొండలు , గుట్టలు , భూగర్భ వనరులు , ప్రాజెక్టులు, హత్యలు వంటివి కారణం అని వైసీపీ వారు అనుకోవడం లేనట్టు కనపడుతున్నది. ఈవీఎంల వల్లనే ఓడిపోయాము అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.

అసలు , ప్రజల పట్ల ....,సమాజం పట్ల , రాష్ట్రం పట్ల ఎన్ని అరాచకాలకు పాల్పడ్డారో వారికి కూడా తెలిసినట్టు లేదు.

అవన్నీ ప్రజలకు , రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు చెరబట్టిన వారికి కూడా తెలియాల్సిన అవసరం ఉంది.

అందుకే , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేత పత్రాల బాట పట్టాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

ఒక అంశం అయితే ..ఒక శ్వేత పత్రంతో సరిపెట్టవచ్చు . కానీ. , ఇప్పుడు ...... ఒక శ్వేత పత్రం అంటే సముద్రం లో ఓ నీటి బిందువు . కనీసం ఓ యాభై శ్వేత పత్రాలు అయితే , గత పాలకుల వ్యాహార శైలి రేఖామాత్రం గా రికార్డ్ చేయవచ్చు .

ఉదాహరణకు

1. ప్రకృతి వనరుల దోపిడీ. ఇసుక, అక్రమ మైనింగ్, కొండలు – గుట్టల అక్రమ తవ్వడు, ఎవరు.... ఎంత చేశారు? వారికి ఎవరు రక్షణ గా నిలిచారు? ఎంత దోచారు? ప్రభుత్వం నుంచి వారికి సహకరించిన వారు ఎవరు? ఎవరు ఏ చర్యలకు అర్హులు?

2. మద్యం దుకాణాల్లో అమ్మిన మద్యం. అవి ఎక్కడ తయారయ్యాయి? ఎవరి డిస్టిలరీల్లో తయారయ్యాయి? ప్రభుత్వానికి ఎంతకు అమ్మారు? దానిని ప్రజలకు ఎంతకు అమ్మారు? క్యాష్ మాత్రమే తీసుకోడానికి కారణం ఏమిటీ? ఆ డబ్బు ఎక్కడికి వెళ్ళింది?

4. ఈ అయిదేళ్ల లో పన్నులు, గ్రాంట్ల రూపం లో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ఎంత? అప్పులు ఎన్ని? వాటిని ఏం చేశారు?

5. రాష్ట్ర సలహాదారులు ఎవరు? వారు ఇచ్చిన సలహాలు ఏమిటీ? వారిపై ఖర్చు చేసిన జీతభత్యాలు ఎంత?

డెప్యూటేషన్ పై వచ్చిన అధికారులు ఎవరు? వారి అర్హతలు ఏమిటీ? వారికి ఇక్కడ ఇచ్చిన హోదాలు ఏమిటీ? వారి వల్ల ప్రభుత్వానికి జరిగిన లాభనష్టాలు ఏమిటీ?

6. ముఖ్యమంత్రి ఇంటికి, నిర్వహణకు, పర్యాటనలకు, సెక్యూరిటీ కి అయిన ప్రభుత్వ వ్యయం ఎంత?

7. వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ వార్డు కార్యదర్సులా వ్యవస్థ ను ఎలా, ఎందుకు ఏర్పాటు చేశారు, ఆ వ్యవస్థల పనితీరు.

8. ఎంతమంది అధికారులను ప్రభుత్వానికి దూరం పెట్టారు, ఏ కారణాల వల్ల, వారిని దూరం గా ఉంచడానికి ప్రభుత్వం వ్యయం చేసిన డబ్బు ఎంత?

9. ఈ అయిదేళ్ళల్లో న్యాయవాదులపై ప్రభుత్వం చేసిన ఖర్చు ఎంత? దేనికి? ఫలితం ఏమిటి? ప్రభుత్వం లో జీతాలు, సౌకర్యాలు తీసుకుంటూ పార్టీ పనులు ఎంత మంది చేశారు?

ఇలా చెప్పుకుంటూ పోతే, గతంలో ప్రభుత్వాన్ని చెరబట్టిన వారి ప్రతి చర్యా ప్రజలను భయ కంపితులను చేసేదే.

నిజానికి, ఈ శ్వేత పత్రాలను ఏయే అంశాలపై విడుదల చేయాలి అనేది నిర్ధారించడం చిన్న విషయం కాదు.

ఇందుకు, ఒక హైకోర్టు/ సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయ మూర్తి/ న్యాయమూర్తుల కమిటీ / కమిషన్ ఏర్పాటు చేయాలి.

చంద్రబాబు కావాలి అని జనం ఓటు వేయలేదు. "ఆ" పాలకులు వద్దు బాబోయ్ అని ప్రజలు ఓటు వేశారు. ప్రజల అభిమతాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అందిపుచ్చు కున్నారు. అంతే!

పగలు తలుచుకుంటే, రాత్రిళ్ళు కలల్లోకి వచ్చే పాత పాలకుల్లోని అత్యధికుల నేర మనస్తత్వాన్ని, దోపిడీని దౌర్జన్యాలను ప్రజల ముందుకు సాధికారికం గా తీసుకు రావడం లో అలసత్వం వ్యక్తమైతే, తమను ప్రజలు క్షమించరు అనే విషయాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, తెలుగుదేశం ఉత్తరాధికారి నారా లోకేష్ గమనించాలి.

# కొత్త గనులు రావడం తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి..)

అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు. ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలంపాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట్ట లేదు కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని కోరుతున్నాం.

2015లోమైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ కు సవరణ చేసినప్పుడు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాటలు నిర్వహించకూడదు అంటున్నారని ఇది చాలా విడ్డూరం గా ఉందన్నారు. వేలంపాటలో పాల్గొనకూడదు అని ఒకపక్క నిర్ణయం తీసుకొని, సింగరేణిని పక్కకు ఉంచిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు, తమకు అత్యంత సన్నిహిత మైన ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేశారు అన్నారు .

ఇక్కడ వేలంపాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకొని ఒడిస్సాలో మాత్రం వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనామానుకోవాలని , వారి పాలనలో సింగరేణి విధ్వంశానికి గురైందని, గనులు మూతపడ్డాయని కొత్త గనులు రాలేదని కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది అన్నారు.


సింగరేణి సంస్థను, సింగరేణి ఆస్తులను, సింగరేణి ప్రాంత కొత్త గనులను కాపాడుకోవడం కోసం తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ,ఇప్పటికే గత ప్రభుత్వ బొ గ్గు శాఖ మంత్రి నీ తాను కలిసానని, ఇప్పుడు కూడా ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి నీ అవసరమైతే ప్రధానినీ కలవడానికి వేడుకోవడానికిసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

42 వేల మంది 22 వేల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, మరో 50 వేల మంది ఉపాధి పొందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి పరిసర ప్రాంతాల బొగ్గు గనులు సింగరేణి కి ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ రాష్ట్రం మీద ప్రేమ ఉందని మాట్లాడుతున్నారు కేంద్ర మంత్రి. శ్రావణి పల్లి బొగ్గు గనుల వేలం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలుస్తాం.వేలం వేయవద్దు అని కోరుతాం.




తెలంగాణ రాష్ట్ర ఆస్తులు , సింగరేణి అస్తులను కాపాడాలని కోరతాం. తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాలు కోసం సింగరేణి కాలరీస్ యూనియన్లు వినతులు ఇచ్చారు. బిఆర్ఎస్ కూడా కలిసి రండి...గతంలో లాగా కుట్ర లు చేయవద్దు. వేలం లో పాల్గొన్న అవంతిక, ప్రతిమ రెండు కంపెనీ లు నిర్ణీత గడువు లోపు ప్రారంభ చేయ లేదు కాబట్టి కాంట్రాక్టు రద్దు చేస్తాం. రెండు బ్లాక్‌లు సింగరేణి కి ఇవ్వాలని మంత్రి కిషన్ రెడ్డి ని కోరుతాం. ఆ కంపెనీలులో ఎవరు ఎవరున్నారో త్వరలోనే పేర్లు చెబుతాం. బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటిఆర్ మాట్లాడతానంటే చర్చకు సిద్దం... ఆధా రాలుతో సహా నేను సిద్దం..





# కార్యకర్తలందరికీ శిరస్సు వంచి సెల్యూట్ చేస్తున్నా

**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:**

ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి అభ్యర్థు లందరితో పాటు ప్రతి నాయకుడు, కార్యకర్తలంతా భగభగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఎంతో కష్టపడి ప్రజల ఆశీస్సుల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశారు.

అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన అభ్యర్థుల తరఫున, విజయం సాధించిన 8 మంది శాసనసభ సభ్యులు, 8 మంది పార్లమెంటు సభ్యుల తరఫున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా కార్యకర్తలందరికీ శిరస్సు వంచి సెల్యూట్ చేస్తున్నాను.

నేడు భారతీయ జనతా పార్టీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలు.. 8 మంది ఎంపీలు ఉన్నాం.వచ్చే శాసనసభ ఎన్నికల్లో 88 శాసనసభ్యులతో తెలంగాణ గడ్డపై బిజెపి జెండా ఎగుర వేయడం ఖాయం. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ జెండా చేతబూని, గ్రామగ్రామన అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేస్తూ ముందుకెళ్లాలని కార్యకర్తలందరినీ కోరుకుంటున్నాను. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 21, జూన్ 2024

















ఐదేళ్ల క్రితం...
రూపుదిద్దుకుంటున్న
ప్రపంచ స్థాయి రాజధాని
నగరం. ఐదేళ్ళ తర్వాత...
ఒక విధ్వంస పాలకుడి
దాష్టీకానికి గుర్తుగా
మిగిలిన శిథిల నగరం
ఆనాటి రాజధాని వైభవాన్ని
గుర్తుతెచ్చుకుంటూ...
కళ్ళ ముందున్న విధ్వంసాన్ని
పోల్చుకుంటూ, బరువెక్కిన
మనసుతో ముఖ్యమంత్రి
చంద్రబాబు చేసిన
అమరావతి సందర్శన
దృశ్యాలు



















10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024



## వ్యవస్థల్లో చొరబడ్డ వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాలి: జీవీ ఆంజనేయులు

### రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన జీవీ ఆంజనేయులు

మంగళగిరి,మహానాడు:
రాష్ట్ర సచివాలయ స్థాయి నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు ప్రభుత్వ వ్యవస్థల్లో తిష్ట వేసిన వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు. కన్సెల్టెంట్‌లు, సలహాదారులు, ప్రత్యేక ఉద్యోగుల పేరిట ఎక్కడబడితే అక్కడ చొరబడినవారంత ఇంతకాలం ప్రజాధనా న్ని పప్పుబెల్లాల్లా పంచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారాయన. తన స్వార్థ రాజకీయం కోసం జనం సొమ్ముతో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన ఈ జల్సాలన్నీ పూర్తిస్థాయిలో బయట పెడితే అతడిని ఆ జనమే ఛీకొట్టడం ఖాయమన్నారు జీవీ. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ గురువారం సచివాలయంలో పలువురు మంత్రులను జీవీ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుభారంభానికి సూచికగా మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సొంత పార్టీ, సొంత ఛానెల్ కోసం పనిచేయించుకుంటూ ప్రభుత్వం నుంచి జీతం పొందేలా దొడ్డి దారిలో నియమించుకున్న ఒక్కొక్కరికీ నెలకు లక్ష, 2 లక్షలు, 3 లక్షల వరకు కూడా జీత భత్యాలు చెల్లించారని... అదంతా ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు. తాడేపల్లి, రుషికొండ ప్యాలెస్ ల పేరిట సోకుల కోసం జగన్ చేసిన వందల కోట్ల రూపాయల ఖర్చుకు ఇవి అదనం అన్నారు జీవీ. జగన్ తో పాటు చివరకు వైకాపా ముఖ్యనేతల ప్రైవేటు సిబ్బందికి కూడా ప్రభుత్వ ఖజనా నుంచే డబ్బులు చెల్లించిన తీరు అత్యంత దుర్మార్గమన్నారు. తవ్వుతున్నకొద్దీ వెలుగుచూస్తున్న ఈ బాగోతాలపై అతిత్వరలోనే ప్రజల ముందు పూర్తి వివరాలు ఉంచుతామని, తర్వాత ఈ వైకాపా, దాని అధినేతను ఏం చేయాలో జీవీ ఆంజనేయులు ప్రజలే నిర్ణయిస్తారన్నారు.





### 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భముగా

## యోగ మన జీవన వేదం, జీవన నాదం

**భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో యోగ అంతర్భాగం.**

**యోగ శాస్త్రం ప్రాచీనమైనది.**

**ఆధునిక విజ్ఞానం ఎన్నో కొత్త పుంతలు తొక్కుతున్నప్పటికి ఇప్పటి తరం వారి ఊహకు కూడ అందని రీతిలో సైన్స్ సవాలు విసురుతూనే ఉంది.**

**ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసే విధంగా, భారతదేశం గర్వించే విధంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని 2015జూన్ 21 న జరుపుకునే విధంగా కృషి చేసి అన్ని దేశాల ఆమోదం పొందేలా చేశారు.**

**ఎందుకు యోగ దినోత్సవం జూన్ 21 నే జరుపుకోవాలి.**

(శాస్త్రీయ కారణం)

ఈ రోజున ఉత్తరార్ద గోళంలో అత్యధిక పగటి సమయం ఉన్నందున, పగటి సమయం ఎక్కువ కాబట్టి ఆరోజు ను యోగ దినోత్సవంగా నిర్దేశించారు.

ఈరోజు సాధన చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి మానసిక సమస్యలు, కంటి సమస్యలు, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి.

సంపూర్ణ ఆరోగ్యం సాధించగలం. రోజూ క్రమం తప్పకుండా యోగా చేయటం వల్ల దృఢంగా తయారవుతాము.

యోగా ఒక మతానికి సంబంధించినది కాదు, అన్ని మతాల సారం యోగ.

యోగ వల్ల మనిషి ఆలోచనా సరళి వయసుతో పాటు కలిగే మార్పులు, శారీరికంగా ఎదురయ్యే నొప్పులు మరియు మానసిక కారణలైన ఒత్తిడి,ఆందోళన తగ్గేలా చేస్తాయి.

ముఖ్యంగా మహిళలలో వయస్సుతో పాటు వచ్చే మార్పులు, కుటుంబ, సామాజిక బాధ్యత వల్ల ఒత్తిడి అధికంగా ఉంటుంది. అందువల్ల వారు వ్యాధినిరోధక శక్తి ని కోల్పోయి తొందరగా ఇన్ఫెక్షన్ భారిన పడి యాంటిబయాటిక్స్ వాడటం వల్ల ఇమ్యూనిటిని కోల్పో తుంటారు.

యోగ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. యోగ అంటే ఆసనాలు అని చాలా మంది మేధావులు అభిప్రాయపడుతుంటారు. యోగ అంటే ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం అనే సంపూర్ణ అవగాహనతో సాధన చేయటం వల్ల శరీరం మనస్సు సామర్థ్యం పెంచుకొని ఎటువంటి రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా మెరుగైన జీవితాన్ని పొందగలరు.

"మహిళల సాధికారత కోసం యోగ"







10వ అంతర్జాతీయ యోగ దినోత్సవ నేపద్యం "మహిళా సాధికారత కోసం యోగ.

మహిళలు శారీరకంగా, మానసికంగా, భావోద్వేగం, ఆధ్యాత్మికంగా మరియు సామాజికంగా అధ్భుతమైన మార్పును సాధించాలి. శారీరికంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే పురస్కరించుకొని యోగ సాధన గురించి అవగాహన కలిపించటానికి ప్రపంచ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు మరియు సదస్సులు నిర్వహించబడుతున్నాయి.

**- డాక్టర్.సరస్వతి దేవి వడ్డే**

**యోగ** Ph.d

**ఆషాఢ మాసం బోనాల నేపథ్యంలో ముఖ్యమంత్రికి ఆహ్వానం అందించిన కమిటీ సభ్యులు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు.**







## విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

### నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో మెరుగైన విద్య అందిస్తాం

### స్కూల్ విద్యార్థులకు కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే డా..చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట,మహానాడు:
అత్యున్నతమైన విద్యా వ్యవస్థతోనే సమాజంలో మార్పులు సాకారమవుతాయని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.

ఈ మేరకు నియోజకవర్గంలోని హై స్కూళ్లలో విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. సమాజంలో మార్పులు కోరుకునే ప్రతి ఒక్కరూ విద్యా వ్యవస్థలో మార్పుల్ని స్వాగతించాలని అన్నారు.జగన్ రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను మార్చానని చెప్పుకున్నాడు. కానీ,చంద్రబాబు అధికారంలోకి రాగానే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీకి సంతకం చేశారు.

అది మార్పు అంటే అని అన్నారు. అదే సమయంలో డిజిటల్ క్లాస్ రూమ్స్, వర్చువల్ క్లాస్ రూమ్స్, విదేశీ విద్య,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లాంటి పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని డా..చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి వెన్నెముక రెవెన్యూ

### ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్

### ఘనంగా రెవెన్యూ డే సంబరాలు

### హాజరైన రెవెన్యూ విశ్రాంత ఉద్యోగులు

గుంటూరు,మహానాడు:
ప్రజలే కుటుంబంగా, వారి సమస్యలే పరమావధిగా జీవించే కర్మయోగి రెవెన్యూ ఉద్యోగి అని, ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ వెన్నెముక అని ఏపీఆర్ఎస్ఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ అన్నారు. గురువారం రెవెన్యూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరులోని రెవెన్యూ భవన్ లో వేడుకలు నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథులుగా విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల సంఘ నాయకులు కృష్ణారావు, రిటైర్డ్ ఆర్డీవో ఇస్మాయిల్, రిటైర్డ్ తహసీల్దార్ ప్రసాద్, ఏపీ జేఏసీ అమరావతి గుంటూరు జిల్లా అధ్యక్షుడు సంగీతరావు, ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, బాపట్ల జిల్లా జేఏసీ కార్యదర్శి రజనీకాంత్, తహసీల్దార్ టీ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగులకు ప్రత్యేకించి పని దినాలు లేవని, రేయింబవళ్లు ప్రజా సేవలో ఉంటారని తెలిపారు. మన హక్కులతోపాటు బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి రెవెన్యూ శాఖకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెవెన్యూ శాఖ మాతృ సంస్థ అని చెప్పారు. ప్రజల జీవితాల కోసం పని చేసే శాఖ రెవెన్యూ అని పేర్కొన్నారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు రెవెన్యూ విభాగంతో అనుబంధం ఉంటుందని, ఇది రెవెన్యూ ఉద్యోగికి అందిన గొప్ప వరమని చెప్పారు. రెవెన్యూ శాఖలో చట్టాలు, నియమాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలని, అలాంటప్పుడే ఉద్యోగంలో విజయం సాధించగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతు కళ్లలో నీళ్లు పొంగినా, ప్రజల ఇళ్లలో కష్టాలు చుట్టుముట్టినా నేనున్నానంటూ ముందు నిలిచేది రెవెన్యూ ఉద్యోగి మాత్రమేనని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. 1786వ సంవత్సరంలో తొలిసారిగా రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి రెవెన్యూ సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రెవెన్యూ అసోసియేషన్ కృషి ద్వారా ఈనాటికి రెవెన్యూ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకోగలిగామని చెప్పారు. తొలుత రెవెన్యూ అసోసియేషన్ వ్యవస్థాపకులు తోట సుధాకర్ ప్రసాద్ కు నివాళులర్పించారు.

అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి వెంకటరావు, రమాదేవి, విజయశ్రీ, స్వప్న, బాజి, ఈ డివిజనల్ మేనేజర్ వాసు, ఏపీ వీఆర్వోస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అయూబ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోటేశ్వరరావు, ట్రెజరర్ నాగేశ్వరరావు, బూసిరాజు శ్రీనివాసరావు, వీఆర్ఏస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు రూబెన్ బాబు, సెక్రటరీ మరియ దాసు, ఇతర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

11

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 21, జూన్ 2024



## గ్రేటెస్ట్ లెజెండ్స్‌తో వర్క్ చేయడం.. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం: రెబల్ స్టార్ ప్రభాస్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి', విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన ఈ విజువల్ వండర్ లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్ తో గ్లోబల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్ కి గ్రౌండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్ గా టాప్ చార్ట్ లో వుంది.

ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్ స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో మేకర్స్ ముంబై లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో కల్కి టీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ.. కల్కి 2898 ఎడి' లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్. ట్రూలీ వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. ఇది ఓ కొత్త ప్రపంచం. ఇలాంటి సినిమా గతంలో ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి సినిమాని అలోచించిన నాగ్ అశ్విన్ కి, టీం అందరికీ అభినందనలు. నాగి ఈ కథ చెప్పినపుడు చాలా ఆశ్చర్యపోయాను.

అసలు ఏం డ్రింక్ చేస్తే ఇలాంటి కథని అలోజించగలిగాడనిపించింది. ఇందులో వున్న విజువల్స్ అన్ బిలివబుల్. ఇలాంటి ఫ్యుచరిస్టిక్ ప్రాజెక్ట్ ని తీయడం మహా అద్భుతం. తను అనుకున్న విజన్ ని వండర్ ఫుల్ గా స్క్రీన్ పై ప్రజెంట్ చేశారు. కల్కి ఎక్స్ పీరియన్స్ ని ఎప్పటికీ మర్చిపోలేను' అన్నారు.

రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ.. గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దత్తు గారు, నాగీ గారికి థాంక్ యూ. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం. అమితాబ్ గారు కంట్రీ మొత్తం రీచ్ అయిన ఫస్ట్ యాక్టర్. కమల్ సార్ సాగరసంగమం చూసి కమల్ హాసన్ గారి లాంటి డ్రెస్ కావాలని మా అమ్మని అడిగాను. అలాగే ఇంద్రుడు చంద్రుడు చూసి కడుపులో క్లాత్ చుట్టుకొని ఆయనలానే యాక్ట్ చేసేవాడిని. అలాంటి లెజెండ్స్ తో యాక్ట్ చేయడం అన్ బిలివబుల్. అలాగే దీపిక ఇంటర్నేషనల్ లెవల్ కి రీచ్ అయిన స్టార్. దీపికతో నటించడం బ్యూటీఫుల్ ఎక్స్ పీరియన్స్. అందరికీ థాంక్ యూ' అన్నారు.



## సన్నీడియోల్, గోపీచంద్ కాంబో రెడీ

బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ 2023లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన తన లాస్ట్ ఔటింగ్ 'గదర్ 2'తో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. నాలుగు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో 100 సినిమాల దిశగా దూసుకుపోతున్న సన్నీ డియోల్ యాంగ్రీ యాక్షన్ హీరోగా అలరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పై రవి శంకర్, నవీన్ యెర్నేని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్ సంయుక్తంగా, గ్రాండ్‌గా నిర్మించే స్ట్రెయిట్ హిందీ సినిమా కోసం బ్లాక్‌బస్టర్ మెషిన్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు సన్నీ డియోల్.

క్రాక్, వీరసింహా రెడ్డి వంటి రెండు వరుస బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన సక్సెస్ ఫుల్ స్క్రిప్ట్‌తో చిత్రాన్ని మ్యాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారు. ఇది గోపీచంద్ మలినేని మేడిన్ హిందీ మూవీ. మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో హీరోని ప్రెజెంట్ చేయనున్నారు. సౌత్ దర్శకులతో బాలీవుడ్ స్టార్ల సినిమాలపై నార్త్ ప్రేక్షకులు కూడా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా స్టార్‌లతో హై-బడ్జెట్ సినిమాలు తీయడంలో ప్రసిద్ధి చెందాయి. రెండు నిర్మాణ సంస్థలు, డైరెక్టర్ సరైన సమయంలో సరైన మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. హై ప్రొడక్షన్, టెక్నికల్ వాల్యూస్ బిగ్ కాన్వాస్‌పై రూపొందనుంది. హైదరాబాద్‌లో కోర్ టీమ్, ప్రత్యేక అతిథులతో సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది.

## నందమూరి బాలయ్యకు నిర్మాతల మండలి అభినందనలు

నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. అద్భుతమైన బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తూ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. అదేవిధంగా బసవతారకం హాస్పిటల్ తో బిజీగా ఉండి కూడా ఎంతోమందికి సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుంటారు. ఇటీవల వరస మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో హ్యాట్రిక్ హీరోగా నిలబడ్డారు. అంతేకాకుండా హిందూపూర్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ లీడర్ అనిపించుకున్నారు అదేవిధంగా ప్రజలకు ఎన్నో విధాలుగా ఎంతో సేవ చేస్తున్నారు.

2024 లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపిన తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గారు, కార్యదర్శి శ్రీ టి. ప్రసన్నకుమార్ గారు, మరియు ఈసీ మెంబర్ శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు) గారు, తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరమణ రెడ్డి (దిల్ రాజు) గారు, కార్యదర్శి శ్రీ కె. ఎల్. దామోదర్ ప్రసాద్ గారు మరియు కోశాధికారి శ్రీ టి. ప్రసన్నకుమార్ గారు, తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ కె. అనుపం రెడ్డి గారు మరియు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మాదాల రవి.





## "ధూం ధాం" సెకండ్ సింగిల్ లిరికల్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది."ధూం ధాం" సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్ గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ..' పాట ఛాట్ బస్టర్ అయ్యింది. మంగ్లీ పాడిన ఈ పాట ప్రేక్షకులకు బాగా రీచ్ అయ్యింది. తాజాగా "ధూం ధాం" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'మాయా సుందరి..' విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ మంచి బీట్ తో కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి పాడారు. 'మాయా సుందరి.. హే మాయా సుందరి..నా మాయా సుందరి.. ఎక్కడున్నావో మరి..

గుప్పెడు గుండెను నువ్వే పట్టుకు పోయావే, నా రెప్పల నిద్దురనంతా ఎత్తుకు పోయావే..' అంటూ సాగుతుందీ పాట. హీరో పాడుకునే లవ్ సాంగ్‌గా 'మాయా సుందరి..' పాటను స్టైలిష్‌గా రూపొందించారు.

## అహో! విక్రమార్క టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.. దేవ్ గిల్

బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'అహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెక్ట్ రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..దేవ్‌గిల్ మాట్లాడుతూ.. 'మగధీర నుంచి నా మీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లిదండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు.. కానీ హైద్రాబాద్‌లో రాజమౌళి గారు నాకు పేరు ఇచ్చారు. రమా గారు నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'అహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. 12, 13 ఏళ్ల క్రితం రాజమౌళి గారు నన్ను ముంబై నుంచి పట్టుకొచ్చి నాకు లైఫ్ ఇచ్చారు. ఇప్పుడు నేను హీరోగా సినిమాను తీశాను. నాకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. నన్ను ఇంత వరకు విలన్‌గా చూశారు. నా మీద ప్రేమను కురిపించారు. కానీ ఈ సినిమాతో మీ అందరికీ సర్ ప్రైజ్ ఇవ్వబోతోన్నాను. త్రికోటి గారికి చాలా పెద్ద విజన్ ఉంది. మా టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు కూడా రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియెన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



దేవ్‌గిల్ భార్య, నిర్మాత ఆర్తి మాట్లాడుతూ.. 'మా కల నెరవేరబోతోంది. ఇదే మాకు మొదటి చిత్రం. మా ప్రొడక్షన్ నుంచి మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకులకు ఇప్పటి వరకు మా మీద ఎంతో ప్రేమను కురిపిస్తూ వచ్చారు. ఈ చిత్రం చాలా కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి' అని అన్నారు.

## "ది కానిస్టేబుల్"గా వరుణ్ సందేశ్ నట విశ్వరూపం



వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వం లో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం "ది కానిస్టేబుల్". వరుణ్ సందేశ్ కి జోడిగా మధులిక వారణాసి హీరోయిన్ గా తొలిపరిచయం కానున్నారు. ఈ సినిమా బుధవారం నాటితో హైదరాబాద్ లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సినిమా షూటింగ్ అంతా చాలా హాయిగా సాగింది. త్వరలో కానిస్టేబుల్ పాత్ర లో కొత్తకోణంలో, ఒక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను" అని చెప్పారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, "కథ, కథనాలు అద్భుతంగా అమరిన చిత్రమిది. పోలీస్ పాత్రలో వరుణ్ సందేశ్ ఆకట్టుకుంటారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో వరుణ్ సందేశ్ నట విశ్వరూపం చూడవచ్చు. త్వరలో ఈ చిత్రం పాటలను, మోషన్ పోస్టర్ ను విడుదల చేస్తామని అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144